ప్రజాశక్తి

మంగళవారం 21 జనవరి 2025 | 8 పేజీలు





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

70 ఏళ్లుగా వైద్య సేవలు..!

పుచ్చలపల్లి సుందరయ్య ఆలోచనలకు ... రామచంద్రారెడ్డి ఆచరణ తోడుకావడంతో ప్రజావైద్యశాల నెల్లూరుకు తలమానికంగా మారింది. పేదవాళ్లకు రోగమో, రొష్టో వస్తే డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల వెంటనే గుర్తుకువస్తుంది. నెల్లూరు జిల్లా నుండే కాదు ఉమ్మడి చిత్తూరు, కడప , ప్రకాశం వంటి దూర ప్రాంతాల నుండి కూడా వైద్యసేవల కోసం ఇక్కడికొస్తారు. 70 సంవత్సరాలుగా ఇదే ఒరవడి! తెల్లవారుజామునుండే ఆస్పత్రిలోని ఓపిల ముందు రోగులు బారులు తీరుతారు. ఆస్పత్రిలో బెడ్లు ఖాళీ లేవనో, సూపర్ స్పెషాలిటీ వైద్యం కోసమో ఇతర ఆస్పత్రులకు రెఫర్ చేస్తే వెళ్లడానికి రోగులు ఒక పట్టాన ఒప్పుకోరు. తమకు ఇక్కడే వైద్యం చేయాలని డాక్టర్లతో వాదనకు దిగుతారు, దీంతో వారికి నచ్చచెప్పి పంపాల్సివస్తుంది. ప్రజా వైద్యశాల పట్ల, ఇక్కడి వైద్యుల పట్ల, వారు అందించే సేవల పట్ల పేద ప్రజలకు ఉండే తిరుగులేని నమ్మకానికి ఇదే నిదర్శనం . భవిష్యత్తులోనూ ఇదే ఒరవడి కొనసాగించడానికి ఇక్కడి వైద్యులు, సిబ్బంది కృతనిశ్చయంతో ఉన్నారు.

◆సుందరయ్య ఆలోచన.. రామచంద్రారెడ్డి ఆచరణ


◆దేశానికే ఆదర్శం ప్రజా వైద్యశాల



నెల్లూరులోని పిపిసి వైద్యశాల | శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం




పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి



డాక్టర్ జెట్టి శేషారెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య సోషలిస్టు వ్యవస్థ నిర్మించే క్రమంలో ఆరోగ్యరంగంలో పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్యసేవలను అందించాలని తలచారు. అందులో భాగంగా ఆయన తన తమ్ముడు పుచ్చలపల్లి రామచంద్రా రెడ్డిని వైద్య విద్య చదవమని ప్రోత్సహించాడు. అన్నమాట ప్రకారం రామచంద్రారెడ్డి మద్రాసులో వైద్య విద్యను పూర్తి చేశారు. అనంతరం ఆయన నెల్లూరు వచ్చారు. 1940లో ప్రాక్టీసు ప్రారంభించారు. వ్యక్తి కన్నా సంస్థగా అయితే ప్రజలకు మరింత వైద్యసేవలు అందించవచ్చని డాక్టర్ రామచంద్రారెడ్డి భావించి 1953లో పీపుల్స్ పాలి క్లినిక్ అనే సంస్థను ఏడుగురు సభ్యులతో స్థాపించారు. కమిటీలోకి ఒక మెడికో డాక్టర్ జెట్టి శేషారెడ్డి, ఒక కాంపౌండర్, ఒక ఎక్స్‌రే టెక్నీషియన్‌ని సభ్యులుగా తీసు కున్నారు. ఆసుపత్రి కోసం డాక్టర్ రామచంద్రారెడ్డి తన ఆస్తినంతా ఇచ్చారు. 1955లో డాక్టర్ జెట్టి శేషారెడ్డి (జె.యస్) పూర్తి కాలం వైద్యునిగా మారారు. 1958లో డాక్టర్ జెట్టి వింద్యావళి (జె.వి), 1960లో డాక్టర్ సి.రమణారెడ్డి ఆసుపత్రిలో చేరారు. 1967 ఏప్రిల్ 18వ తేదీన డాక్టర్ రామచంద్రారెడ్డి చనిపోయిన తరువాత పీపుల్స్ పాలిక్లినిక్ పేరును డాక్టర్ రామచంద్రారెడ్డి పీపుల్స్ పాలిక్లినిక్‌గా అప్పటి ట్రస్ట్ కమిటీ పేరు మార్చింది. అప్పటి నుండి జె.ఎస్, సి.ఆర్, జె.వి. ఆసుపత్రిని నిర్వహిస్తూ వచ్చారు. డాక్టర్ జెట్టి శేషారెడ్డి ఆసుపత్రి సూపరింటెండెంట్ పనిచేశారు. ఆయన మరణానంతరం డాక్టర్ రవీంద్ర, డాక్టర్ అజయ్‌కుమార్, ప్రస్తుతం డాక్టర్ రాజేశ్వ రావు కార్య దర్శిగా కొనసాగుతున్నారు.



ఆరోగ్యంతో పాటు ప్రజా చైతన్యం కూడా...

ప్రజా ఆరోగ్య పరిరక్షణకే కాకుండా వివిధసామాజిక అంశాల్లో ప్రజలను చైతన్యపర చడానికి కూడా ప్రజా వైద్యశాల

▸ 2లో

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు : కలెక్టర్



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల నాణ్యమైన పరిష్కారం కోసం ఆడిట్ చేస్తున్నామని కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌వో ఉదయ భాస్కర్ రావు, జెడ్‌పి సిఇఒ విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీల పరిష్కారాన్ని ఆడిట్ చేయడానికి 19 మంది జిల్లా అధికారులను నియమించామన్నారు. ఈ అధికారులందరూ అందిన అర్జీల పరిష్కారం నాణ్యతగా జరుగుతుందో లేదో ఆడిట్ చేయాలన్నారు. ఆడిట్ చేసిన వాటిలో కొన్నింటిని తన పరిశీలనకు పంపాలని అధికారులను ఆదేశించారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి

▸ 2లో

డిఎస్‌పి సింధు ప్రియ బాధ్యతలు స్వీకరణ



ఎస్‌పి కృష్ణకాంత్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్నడిఎస్‌పి సింధు ప్రియ

ప్రజాశక్తి-నెల్లూరు

నగర డిఎస్‌పిగా పి.సింధుప్రియ బాధ్యతలు సోమవారం స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా 25 మంది డిఎస్‌పిలకు స్థాన చలనం కలిగిస్తూ డిజి ఉత్తర్వ్యాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు నగర డిఎస్‌పిగా పనిచేస్తున్న డి.శ్రీనివాసులరెడ్డిని డిజి కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన నగర డిఎస్‌పి పోస్టుకు పి.సింధుప్రియను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. డిఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ సిబ్బంది సహకారం, ప్రజల సహకారంతో నగరంలో శాంతి భద్రతలను కాపాడుతామన్నారు. అనంతరం ఎస్‌పి జి.కృష్ణకాంత్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం నగర పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు.

సాంస్కృతిక ప్రచార జాతా ప్రారంభం ▸ 8లో

రెండో సాగుకు నీరు ఇవ్వాలి ▸ 8లో

అక్రమ నిర్మాణాలు తొలగించాలి : టిడిపి



కమిషనర్‌తో చర్చిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : బాలాజీ నగర్ సిపిఎం కార్యాలయం సెంటర్లో రోడ్డును ఆక్రమించి అక్రమంగా నిర్మాణం చేసిన పక్కా వాణిజ్య భవనాన్ని ఎన్ని ఫిర్యాదులు చేసినా తొలగించకపోవడంతో బాలాజీ నగర్ లోని 13, 14, 15, 16 డివిజన్ల తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జిలు కలిసి సమిష్టిగా గ్రీవెన్స్ కమిషనర్ గారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ మాట్లాడుతూ గతంలో రోడ్డు వెడల్పు చేయడానికి తొలగించిన ఆక్రమణల స్థానంలో సుబ్బారెడ్డి అనే వ్యక్తి పక్కా వాణిజ్య సముదాయాన్ని నిర్మించారని, దాన్ని తొలగించమని మూడు నెలలుగా మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారుల్లో చలనం లేదన్నారు. ఈ అక్రమ నిర్మాణాన్ని తొలగించమని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కమీషనర్‌కి 13వ తేదీ గ్రీవెన్స్ లో వ్రాత పూర్వక ఫిర్యాదు ఇచ్చినప్పటికీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. మంత్రి నారాయణ సైతం 16వ తేదీ మున్సిపల్ కార్యాలయంలో జరిపిన సమీక్షా సమావేశంలో ఈ అక్రమ నిర్మాణం చర్చకు వచ్చినప్పుడు వెంటనే తొలగించమని ఆదేశించడం జరిగింది. అయినప్పటికీ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో ఈరోజు మరల గ్రీవెన్స్ లో మంత్రి ఆదేశాలు పాటించమని ఈ అక్రమ నిర్మాణాన్ని వెంటనే తొలగించమని నాలుగు డివిజన్ల పార్టీ నాయకులు కమిషనర్‌కి ఫిర్యాదు చేశామని తెలియజేశారు. కార్యక్రమంలో తాని మస్తాన్, ఆంచూరు శ్రీనివాసులు నాయుడు, కమ్మ పెంచల్ చౌదరి, ఆకుల హనుమంతు రావు, పెనుబర్తి సాయిరాం, కాయల తిరుపతి, శ్రీకష్ణ, శ్రీకాంత్, పూజిత్ ఉన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన : కాకాణి



ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో రెడ్ బుక్ పేరిట అరాచక పాలన జరిగేటువంటి పరిస్థితులు దర్శనమిస్తున్నాయని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తెలుగుదేశం వాళ్ల దాడిలో గాయాలపాలై, చికిత్స పొందుతున్న ముత్తుకూరు మండల బిట్-2 ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లును పరామర్శించి, వెంకటేశ్వర్లు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నిత్యం దాడులు, విధ్వంసాలు ప్రజలని అన్ని రకాల ఇబ్బందులకు గురిచేస్తూ, విధ్వంస పాలనకి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మీద దాడులు చేయడం, వాళ్ల ఆస్తులు ధ్వంసం చేయడం, వాళ్ల భూములను ఆక్రమించడం, ప్రశ్నించినటువంటి వారి మీద దౌర్జన్యం చేయడం, అరాచకాలను అడ్డుకున్న వ్యక్తులపై అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ తీరు చూస్తుంటే, మేము దాడులు చేస్తాం, మేము విధ్వంసపాలన కొనసాగిస్తాం, ఎవరైనా ప్రశ్నిస్తే కేసులు పెడతాం అన్నట్లుగా పాలన సాగిస్తుందన్నారు. అందుకు ప్రత్యక్ష సాక్ష్యం జిల్లాలో ముత్తుకూరు బిట్-2 ఎంపిటీసి వెంకటేశ్వర్లు మీద హత్యా ప్రయత్నం చోటు చేసుకుందన్నారు. పోలీసుల వ్యవహారం చూస్తే నామమాత్రపు కేసులు పెట్టి, వదిలివేస్తారా! అనే అనుమానం వస్తుందన్నారు. పోలీసులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఏం చెప్తే అది చేస్తున్నారు తప్ప చట్టబద్ధంగా వ్యవహరించడం లేదన్నారు.

70 ఏళ్లుగా వైద్య సేవలు

మొదటి పేజీ తరువాయి

తోడ్పాటు ఇచ్చింది. అక్షరాస్యతా, సారా వ్యతిరేకోద్యమం, ఆరోగ్య దీపం, పెన్షన్ ఉద్యమం, విద్యుత్ ఛార్జీల పెంపు, భ్రూణ హత్యలు, థర్మల్ విద్యుత్ కేంద్రాల కాలుష్య వ్యతి రేకోద్య మాలకు పిపిసి చేదోడుగా నిలిచింది. ప్రకృతి వైపరీత్యాలు సంభ వించి నప్పుడు, విషజ్వరాలు ప్రబలినప్పుడు ఇక్కడి సిబ్బంది తమ శక్తిమేర వాటి నివారణలో పాలుపంచుకుంటున్నారు. ఐ.ఎం.ఎ, రెడ్‌క్రాస్, బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటుకు పిపిసి కృషి చేసింది.

తక్కువ ఖర్చుతో...

ఈ రోజుల్లో సామాన్యుడికి మెరుగైన వైద్యం అందని ద్రాక్షే. వాస్తవంగా ప్రభుత్వం పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించాలి. ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకుంది. సరళీకృత ఆర్థిక విధానాల కారణంగా వైద్యరంగంలోకి కార్పొరేట్ వ్యవస్థ ప్రవేశించి సామాన్యుడికి వైద్యం అందుబాటులో లేకుండా చేస్తోంది. దీంతో చిన్న జబ్బుకైనా వేలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది. డాక్టర్ రామచంద్రారెడ్డి వైద్యశాల ఇందుకు భిన్నం.. అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడమే ఈ ఆస్పత్రి ప్రత్యేకత! ఏదైనా ప్రమాదం జరిగిన పుడు క్షతగాత్రులను తీసుకువచ్చేందుకు ఆటో, రిక్షావాలాలకు, 108 సిబ్బందికి మొదట ఈ ఆసుపత్రి గుర్తువస్తుంది. ఏ ప్రయివేట్ ఆసుపత్రైనా ముందు డబ్బు కట్టించుకోనిదే వైద్యం చేయరు. ఇక్కడ మాత్రం ముందు వైద్యం చేసి తరువాత డబ్బు కట్టించుకుంటారు. కొందరు రోగులైతే సరిపడా డబ్బులు లేకుండానే ఆసుపత్రికి వస్తారు. మందులకు కూడా డబ్బులు లేకపోతే అటువంటి వారికి అప్పుపై మందులు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి.

పొరుగు జిల్లాల నుండి కూడా ..

.నెల్లూరు జిల్లా నుండే కాకుండా చుట్టు పక్కల ఉండే చిత్తూరు, ప్రకాశం జిల్లాల వాసులు కూడా ఇక్కడకు వస్తుంటారు. 24 గంటల పాటు అత్యవసర కేసులను ఇక్కడ చూస్తారు. నెలకు వందల సంఖ్యలో ఆపరేషన్లు చేస్తారు. అత్యవసర కేసుల విభాగం, డెలివరీ వార్డు, 6 మేజర్, 2 మైనర్ ఆపరేషన్ థియేటర్లు, 18 పడకల ఐ.సి.యు, సెంట్రలైజ్‌డ్ ఆక్సిజన్, 8 వెంటిలేటర్లు, డిఫిబ్రి లేటర్లు, మానిటర్లు, 5 స్కానింగ్ మిషన్లు, ఒక 2-డి ఎకో మిషన్, 2 వీడియో ఎండోస్కోపిలు వీటితో పాటు ఆధునిక సాంకేతిక పరికరాలతో పూర్తిస్థాయి లేబొరేటరీ, డిజిటల్‌ఎక్స్‌రే ఉన్నాయి.

నిబద్ధత, అంకితభావం!

నెల్లూరు నగరంలో ఎన్నో కార్పొరేట్ ఆసుపత్రులు వెలిసినా, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు వచ్చినా ప్రజల్లో స్పెషాలిటీ ఓరియంటేషన్ ఎంత పెరిగినా డాక్టర్ రామచంద్రారెడ్డి, , జె.ఎస్, సి.ఆర్ లాంటి పెద్దవారు ఇప్పుడు లేకున్నా ప్రజలు ఇక్కడికి వస్తున్నారంటే ఇక్కడి వైద్యుల , ఇతర సిబ్బంది నిబ్బద్ధతే ... విధి నిర్వహణలో వారు చూసే అంకితభావమే కారణం వైద్యరంగం సేవారంగం నుండి తప్పుకుని మార్కెట్ శక్తుల చేతుల్లోకి ఎప్పుడో వెళ్లింది. కానీ, ఇక్కడి వైద్యులు, సిబ్బంది దానికి పూర్తి భిన్నం! ఈ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు అందరూ జీతాలపైనే ఆధారపడి జీవిస్తారు. ప్రైవేటు ప్రాక్టిసు చేయ్యరు. సేవ చేస్తున్నామనే పేరుతోనే సిబ్బం ది కూడా రోగుల దగ్గర సొమ్ము తీసుకోరు. ఈ ఆసుపత్రి 71 సంవత్సరాల నుండి నిరాటం కంగా కొనసాగడానికి నిబద్ధత, నైతికతతో పాటు సమిష్టి పని విధానంకూడా ప్రధాన కారణం.

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు : కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో పలు ప్రైవేటు విద్యాసంస్థల బస్సులు నిబంధనలు పాటించడం లేదని, ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని ఓ స్టూడెంట్ యూనియన్ నేతలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

నీటి సమస్యను పరిష్కరించండి :సిపిఎం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణం సుందరయ్య నగర్ ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కమిషనర్ కే అనూష కి సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. సుందరయ్య నగరకు ఇటీవల మంచినీటి పైపులైన్ నిర్మాణం చేసి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ద్వారా ప్రారంభించడం జరిగింది. అయితే నూతనంగా నిర్మించిన పైపులైను తరచుగా పగిలిపోవడంతో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని కమిషనర్ కి సిపిఎం నాయకులు వివరించారు. గత మూడు రోజులుగా నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో తాగడానికి, వాడుకోవడానికి కూడా నీళ్ల లేవని వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో సుందరయ్య నగరకు పైపులైను లేకపోవడంతో ట్యాంకర్ ద్వారా నీరు మున్సిపాలిటీ సరఫరా చేసేది. పైపులైన్ నిర్మాణం పూర్తి చేసి నీటి సరఫరా ప్రారంభించడంతో ట్యాంకర్ నిలిపివేశారు. అయితే పైపులైన్ ద్వారా నీటి సరఫరా జరగకపోవడంతో నీటి కష్టాలు



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఏర్పడ్డాయని పైపులైన్ రిపేర్ చేయడంతో పాటు తాత్కాలికంగా ట్యాంకర్ తో నీటి సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్‌ని సిపిఎం నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పద్మ ,ఎస్.కె మల్లిక ,డిఎం రాయుడు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు స్థానిక టి. ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) బీ. ఎస్సీ. మ్యాథమాటిక్స్ (గణిత శాస్త్రం) బోధించుటకు అతిధి అధ్యాపక (గెస్ట్ ఫ్యాకల్టీ) పోస్టునకు ధరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు ప్రిన్సిపాల్ ఎం రవికుమార్ తెలిపారు.ఆసక్తి కలిగిన అర్హత గల అభ్యర్థులు తమ బయోడేటా తో తమ సర్టిఫికెట్లను జతపరిచి ఈ నెల 25వ తేది సాయంత్రం 05.00 గంటలలోపు కళాశాల ఆఫీసులో నేరుగా గాని పోస్టు ద్వారా గాని సమర్పించి ఈ నెల 27వ తేదిన ఉదయం 11.00 గంటలకు జరగబోవు ఇంటర్వ్యూ , డెమోకు హాజరు కావాలని అయన కోరారు. కనీస అర్హత యం.ఎస్సీ. మ్యాథమాటిక్స్ నందు 55శాతం (బిసి-ఓసీ) 50శాతం(యస్ సి, యస్టీ) కనీస మార్కులతో ఉత్తీర్ణత కలిగియుండవలెను. బోధన అనుభవంతో పాటు నెట్ , స్లెట్ ,పీ హెడీ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. గంటకు 400 చొప్పున నెల వేతనం గరిష్టంగా రూ 28000 వరకూ ఇవ్వబడునని కళాశాల ప్రిన్సిపాల్ యం. రవి కుమార్ తెలిపారు.

10 నెలలుగా గౌరవ వేతనం లేదు..

ప్రజాశక్తి వలేటివారిపాలెం:

సర్పంచులకు పదినెలలుగా గౌరవ వేతనం అందడం లేదని చుండి సర్పంచ్ ఇరపని సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ఇక్కడ మాట్లాడారు. గ్రామాల్లోని ప్రథమ పౌరులైన సర్పంచ్లులకు గౌరవ వేతనం లేకపోవడంతో ఆవేదనలో ఉన్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి స్పందించి సర్పంచ్‌లకు గౌరవ వేతనం వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు.

నేటి నుంచి ఆధార్ శిబిరాలు

ప్రజాశక్తి -గుడ్లూరు :నేటి నుంచి ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. జనవరి నెల ఆఖరి నాటికి ఆధార్ కార్డులు కొరత ఉండరాదు అనే ఉద్దేశ్యంతో ప్రత్యేక అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సైదాపురం : పంచాయతీ కార్యాల యంలో నేటి నుంచి ఈ నెల 30,వ తారీఖు వరకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నటు ఎంపీడీఓ పురుషోతమ్ శివకుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

ఎంఎల్ఎ జనార్ధన్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు :ఒంగోలు శాసనసభ్యులు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌కి కందుకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎప్పుడు ఆయు రారోగ్యాలతో అష్టై శ్వర్యాలతో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారు.పట్టణ పార్టీ అధ్యక్షులు. దామా మల్లేశ్వరరావు .రాష్ట్ర అధికార ప్రతినిధి. షేక్ రఫీ. పట్టణ ప్రధాన కార్యదర్శి. ముచ్చు శ్రీనివాసరావు, ఉన్నం వీరస్వామి వున్నారు.





అర్జీలకు స్పందన కరువు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలం లోనిగ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ సమస్యలు చెప్పు కునేందుకు సైతం అధికారులు అందుబాటులో ఉండటం లేదు. ప్రతి సోమవారం మండల కేంద్రమైన వలేటివారిపాలెంలో నిర్వహించే గ్రీవెన్స్ కు అధికారులు హాజరు కాకపోవడంతో గ్రీవెన్స్ కు వచ్చిన ప్రజలు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక తలలు పటుకుంటున్నారు. మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారానికొకసారి నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమా నికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.తహశీల్దార్ షేక్ అబ్దుల్ హమీద్ ను సోమవారం ప్రజాశక్తి వివరణ కోరగా గ్రీవెన్స్ కు గైర్హాజరైన అధికారులందరికీ నోటీసులు జారీ చేస్తామని పేర్కొన్నారు.



పాజర్లలో ఫాగింగ్

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని పాజర్ల గ్రామంలో విపరీతంగా ఉన్న కారణంగా విష జ్వరాలు జ్వరాలు ఎక్కువగా ప్రజలు తున్నా యని ధర్మస్థలం గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ పాటి వెంకటేశ్వర్లు. ఉప్పలపాటి శివకుమారి . వైస్ ప్రెసిడెంట్ .మద్దిబోయన ధర్మయ్య. జనిగార్ల మల్లికార్జున.పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఫాగింగ్ చేపట్టారు.

నైపుణ్య శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి -కందుకూరు : కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డా. జి. ప్రసాద్ బాబు, ప్రకాశంజిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావ్, ఒంగోలు ఆత్మ డిడి సుబ్రహ్మణ్యశ్వరరావ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి పండ్లు, కూరగాయలు , చిరుదాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ పై 6 రోజుల నైపుణ్యాభివద్ధి శిక్షణా కార్యక్రమాన్ని కెవికే లో సోమవారం ప్రారంభించారు.



ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా వ్యవసాయ అధికారి ,ఒంగోలు ఆత్మా పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశంలో పండిస్తున్న పళ్ళు, కూరగాయల ఉత్పత్తి లో దాదాపు 30శాతం వధాగా పోతున్నాయని దీనికి ముఖ్య కారణం విలువ జోడింపు , విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై కావలసిన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు లేకపోవడమే కారణమని తెలిపారు. అత్మా డిడి సుబ్రహ్మణ్యశ్వరరావ్, కెవికే హెడ్ డా. జి. ప్రసాద్ బాబు ,గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డా. నిహారిక, టి. ఆర్. ఆర్. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా .రవికుమార్ మాట్లాడారు. శిక్షకులకు తయారు చేసిన లీటరచర్ ను అతిదుల విడుదలచేసి అందరకి ఇవ్వడం జరిగింది. తర్వాత పండ్లతో జూస్, స్క్వాష్, జెల్లీ తయారీ విధానాన్ని ప్రాక్టికల్ గా వివరించడం జరిగింది. కెవికే శాస్త్రవేత్త డా. వెంకటేష్, డిగ్రీ కళాశాల జువాలాజి లెక్చరర్ అనూష, బాటని లెక్చరర్ యం.బాలు నాయక్ పాల్గొన్నారు.

సమస్యలపై అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పురపాలక సంఘ కార్యాలయములో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాధులు,డయల్ యువర్ కమీషనరు కార్యక్రమము ద్వారా 5అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనరు కె. అనూష తెలిపారు. ఈ కార్యక్రమములో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు.ప్రతి సోమవారం కందుకూరు పురపాలక సంఘ కార్యాలయం కమీషనర్ ఛాంబర్‌లో జరిగే ప్రజా పిర్యాధుల కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవలసినదిగా మున్సిపల్ కమీషనరు కె. అనూష



పట్టణ ప్రజలకు కోరారు. పురపాలకసంఘ పారిశుధ్య వగైరా సమస్యలు కొరకు కార్యాలయ నెం: 9177700267నకు ఫోన్ ద్వారా కూడా తెలియజేయవచ్చునని తెలిపియున్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి-కలిగిరి

జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా సోమవారం కలిగిరి సిఐ వెంకట నారాయణ ఆధ్వర్యంలో ఎస్ఐ ఉమా శంకర్, సిబ్బంది జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ కచ్చితంగా ధరించాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య కిరణాలతో విద్యుత్

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని వేగూరు గ్రామ పంచాయతీ ప్రాంగణంలో సోమవారం ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై గ్రామస్తులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు రమేష్ చౌదరి మాట్లాడుతూ సూర్యకిరణాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకుని తద్వారా విద్యుత్ వినియోగ దారులు తమ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకునే అవకాశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయన్నారు. వీటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఈ పథకం కింద ఒక కిలో వాట్ సోలార్ ప్యానెల్ పెట్టుకుంటే 30 వేలు, రెండు కిలో వాట్ పెట్టుకుంటే 60 వేలు, మూడు కిలో వాట్ ప్యానెల్ పెట్టుకుంటే 78 వేలు ప్రభుత్వం నుంచి సబ్సిడీ వస్తుందన్నారు. ఈ సోలార్ ప్యానెల్ ఒక కిలో వాట్కు 120 యూనిట్లు, రెండు కిలో వాట్లకు 240 యూనిట్లు, మూడు కిలో వాట్లకు 360 యూనిట్లు ఉత్పత్తి జరుగుతుందన్నారు. వీటి వలన ఎక్కువ మొత్తంలో వచ్చే విద్యుత్ బిల్లుల నుంచి విముక్తి పొందవచ్చన్నారు. ఈ సోలార్ ప్యానెల్స్ కోసం బ్యాంకులు 7.5 శాతం వడ్డీతో రుణాలు కూడా అందజేస్తుందన్నారు. మూడు కిలో వాట్ల సోలార్ ప్లాంట్ పెట్టడానికి సుమారు 2.10 లక్షలు ఖర్చు అవుతుందని అందులో వినియోగదారుడు 30 వేలు పెట్టుకుంటే మిగిలిన మొత్తానికి బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం పొందవచ్చన్నారు. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తికి సహజ వనరులైన బొగ్గు, గ్యాస్ ఎక్కువగా వాడుతున్నామని, భూమిలో ఉన్న బొగ్గు వనరులు రోజురోజుకు తగ్గిపోతు ందన్నారు. ఇంకో వంద సంవత్సరాలు మాత్రమే బొగ్గు నిల్వలు ఉంటాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఇంధన వనరులను పొదుపు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న ఈ సబ్సిడీ పథకాన్ని వినియోగదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్కో డీఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ట్రాన్స్కో ఏఈ రమేష్‌బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఊటీని తలపించిన మంచు అందాలు..!



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

దట్టమైన మంచు దృశ్యాలతో తోటపల్లిగూడూరు మం డలం ఊటీని తలపించింది. సోమవారం గ్రామాలు, రోడ్లు, పొలాలు ఉదయం ఎనిమిది గంటల వరకు మంచు కమ్ముకొంది. ప్రతి సంవత్సరం భోగి పండుగ రోజు పొగమంచు దట్టంగా అలుముకోవడం సహజం. గతంలో ఎన్నడూ లేని విధంగా భోగిపర్వ దినం వచ్చి వెళ్లిన వారం రోజుల అనంతరం పొగమంచు దట్టంగా అలుముకోవడం గమనా ర్హం. ఈ దృశ్యాలను మండల ప్రజలు ఆస్వాదించారు. వేకువ జామున నిద్రలేచిన ప్ర జలను పొగమంచు దృశ్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కళ్ల ముందు ఏ ముందో తెలియని విధంగా మం చు దు ప్పటిపరుచు కోవడం గమనార్హం. ఈ పరిస్థితి వాహనా ల రాకపో కలకు ఒకింత అసౌకర్యానికి కలిగించింది. ఈ నేపథ్యంలో మంచు విడిపోయే వరకు డ్రైవర్లు వాహ నా లను నిలిపి వేయాల్సి వచ్చింది. అయితే పొద్దు ఎక్కేకొ ద్దీ కరిగి పోవాల్సిన పొగమంచు అందుకు భిన్నంగా ద ట్టంగా అలుముకోవడం ప్రజలకు ఒకింత ఆశ్చర్యం కలి గించింది. వరిపైర్లు, పొలాల్లో అలుము కున్న ఈ మంచు దృశ్యాలు ప్రజలకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిం చాయి. ఉ దయం ఏడు గంటల వరకు మంచు తొలగలేదు. ఏదేమైనా మండలాన్ని దట్టంగా కప్పిన పొగమం చు దృశ్యాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

పశుపోషణకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పాడి రైతుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పశుపోషణకు ప్రాధాన్యత ఇస్తోందని పశుసంవర్ధక శాఖ ఇందుకూరుపేట అసిస్టెంట్ డై రెక్టర్ బి. మురళీ కృష్ణ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం జరిగింది. తోటపల్లిగూడూరు పశువైద్యాధి కారి డాక్టర్ ఓ. శ్రీనివాసుల ఆధ్వ ర్యంలో జరిగిన ఈ శిబిరంలో ఏ డి డాక్టర్ మురళికృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యా ప్తంగా ఈనెల 20వ తేదీనుంచి 31వ తేదీ వరకు గ్రామాల్లో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం-సౌ జన్యంతో రాష్ట్ర ప్రభుత్వం పశు


మాట్లాడుతున్న అధికారి

సం వర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత ప శు వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వ హిస్తా రన్నారు. పశు సంపదను వ ద్ధి చేసుయడమే ఈ శిబిరాల ము ఖ్య ఉద్దేశ్యమని డాక్టర్ మురళి క ష్ణ తెలిపారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచితంగా గ్రామా ల్లో ప్రభుత్వం నిర్వహించే శిబి రాల ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ పశు ఆ రోగ్య శిబిరాలు ద్వారా పశు విద్య చికిత్సలు, నట్టల నివారణ మందు ల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చి కిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరీక్ష లు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన వంటి సేవలు అందివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పాడి రైతులు ఈ ఉచిత పశు ఆరోగ్య శిబి రాలను సద్విని యోగం చేసుకుని పశు సంపద అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం పశుపోషణకు అధిక ప్రా ధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. వైద్య శిబిరంలో 99 లేగ దూడలకి డి వర్మింగ్ మందులు, 163 పెద్ద పశువులకు డెవర్మింగ్ మందులు, సాధారణ కేసులు 30, ఎదకురాని పశువులకి మరియు గర్భకోశ పశువులకి 32 పశువులకు చికిత్సలు అందించడం జరిగింది. ఈ శిబిరంలో ఏహెచ్ఏలు ఆర్.వెంకటర త్నం, విజయ్ కుమార్,వినోద్ కుమార్ పశువుల రైతులు పాల్గొన్నారు.

సముద్ర తాబేళ్లను కాపాడాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కావలి: సముద్రపు తాబేళ్లను కాపాడాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ‘ లో కావలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎం. సన్నీ వంశీ కృష్ణకి కలయిక విజ్ఞానకేంద్ర సభ్యులు తెలిపారు. ఇటీవల తుమ్మలపెంట సముద్రతీరానికి వెళ్లినపుడు,’ సంతానోత్పత్తి ‘కోసం ప్రతేడాది నవంబర్ – డిసెంబర్ల నుండి సముద్ర తీరానికి చేరుకున్నట్లే వచ్చిన ఉభయచరాలైన వంద లాది తాబేళ్ల ప్రాణాలు పోగొట్టు కోవడం కళ్లారా చూసి, జీవకారు ణ్యంతో వాటిని రక్షించే ప్రయత్నం చేసిన కలయిక విజ్ఞాన కేంద్రం కన్వీనర్లు జి . రాంప్రసాద్ , ఇలీంద్ర . లావణ్య ఒకే ఒక్క తాబేలును రక్షించగల్గామని , ప్రకృతి సమతౌల్యత కాపాడబడా లంటే “ ఏ జీవులు ఎంత శాతం ఉండాలో అంత శాతం ఉండాలన్నారు, “ ఈ బాధ్యత ప్రతి వ్యక్తీ గుర్తించడంతో సరిపోదని , ఈ విషయంపై సానుకూల ఆదేశాలిచ్చి తక్షణ చర్యలు తీసుకోవాలని , మత్స్య శాఖ , పశుసంవర్ధక శాఖ , అటవీ శాఖలకు తగు ఆదేశాలిచ్చి తీరానికి వచ్చే తాబేళ్లను పరిరక్షించమని కోరుతూ ఆర్డీఓకి , ఫారెస్ట్ ఆఫీసర్లకు ‘కలయిక విజ్ఞానకేంద్రం ‘ కార్యవర్గం వినతి పత్రాలు అందజేసి, విజ్ఞప్తి చేశారు.కార్యవర్గ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. కలెక్టర్, కావలి శాసనసభ్యుల దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్తున్నట్లు విజ్ఞానకేంద్ర కన్వీనర్లు జి . రాంప్రసాద్ –, ఇలీంద్ర . లావణ్య , సలహాదారు సి. శారద , కమిటీ సభ్యులు ఎన్. సాయిరాం ప్రసాద్ , ఎం. మాల కొండారెడ్డి తదితరులు తెలియజేశారు.


మాట్లాడుతున్న పోలీసు అధికారులు

రోడ్డు భద్రతా వారోత్సవాలు

ప్రజాశక్తి-సంగం: మండలంలోని పెరమన వద్ద రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాములు, ఎస్ఐ రాజేష్ బ్లాక్ స్పాట్ లను పరిశీలించారు. బ్లాక్ స్పాట్లు వద్ద ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాములు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని..మద్యం సేవించి వాహనాలు నడపరా దన్నారు. మంచు సమయంలో ప్రయాణాలు చేయరాదని తెలిపారు.వాహనాలు అతివేగంగా నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు వాహనదారులు సహకరించాలని సూచించారు.

ఇంటి స్థలాల కోసం దరఖాస్తులు

ప్రజాశక్తి-సంగం: ఇంటి స్థలాల కోసం లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవచ్చని హౌసింగ్ ఎఇ గౌస్‌మొహిద్దీన్ తెలిపారు. స్థానిక హౌసింగ్ కార్యాలయంలో హౌసింగ్ ఏఈ గౌస్ మొహిద్దీన్ మీడియాతో మాట్లాడారు.సొంత స్థలాలు ఉండి ఇంటి కాలనీ లు కావాల్సిన వారు సచివాలయాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇంటి కాలనీ కోసం నమోదు చేసుకునే వారు తప్పనిసరిగా భార్యభర్త ఆధార్ కార్డు, రేషన్ కార్డు,బ్యాంకు బుక్, ఇన్‌కం,క్యాస్ట్ సర్టిఫికెట్ లు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా పూర్తిగా శిథిలావస్థకు చేరిన ఎస్టీ కుటుంబాల నివాసాలకు 100 శాతం కాలనీలు మంజూరు చేస్తామని చెప్పారు.ఎస్టీ కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈనెలాఖరులోగా ఇంటి కాలనీలు కావలసినవారు తప్పనిసరిగా సచివాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు.

కావలిలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి.: కావలి పట్టణం వెంగళరావు నగర్ నివాసులు బి.క్రిష్ణయ్య– ప్రభావతి దంపతుల మనవడు ,ఎన్.ఆర్.ఐ. బి.మనో హర్ కుమారుడు మాస్టర్ బి. హర్షిత్ సాయి పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుం టున్న 34 మంది పేద విద్యార్థులకు నూతన వస్త్రాలుఇచ్చి, అనంతరం వారికిఅన్న దానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా”రోటరీక్లబ్‌మాజీప్రెసిడెంట్ దినేష్, దాతలు బి.క్రిష్ణయ్య – ప్రభావతి, సం యుక్త సేవా సంస్థ గౌరవ సభ్యులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్రా రఘు కుమార్ రెడ్డి , విశ్రాంత లెక్చరర్ ఎం వి ఎస్ ప్రసాద రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

నేడే డయల్ యువర్ ఆర్‌టిసి డిఎం

ప్రజాశక్తి-కావలి.

పట్టణంలో మంగళవారం ఉదయం11నుంచి 12 గంటల వరకు “డయల్ యువర్ డిఎం” కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీఎస్ఆర్టీసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలు , సూచనలు 9959225643 నంబర్ కు ఫోన్ చేసి తెలపాలని , వీలైన అన్ని సమస్యలు వెంటనేపరిష్కరిస్తామని పేర్కొన్నారు . గత డయల్ యువర్ డిఎం కార్య క్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను దాదాపు అన్నింటిని పరిష్కరించామని ఆయన వివరిం చారు . కావున తమ డిపో పరిధి లోని కావలి , జలదంకి , కలిగిరి , బోగోలు, కొండాపురం , దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు

ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలి

– ప్రచారజాతాలో నాయకుల పిలుపు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని జిల్లా నాయకులు ముత్యాల గురునాథం పిలుపునిచ్చారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లాలో జరుగుతున్న ప్రచార జాత సోమవారం సాయంకాలం బుచ్చిరెడ్డిపాలెం ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌కు వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. దీంతో ప్రజలు నిత్యం అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు . రైతులను ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని వారికి ఇవ్వాల్సిన రాయితీలను ఇవ్వకపోవడం, పండించిన పంటకి గిట్టుబాటు ధర లేకపోవడంతో వ్యవసాయం ప్రమాదంలో పడిందన్నారు. వెంటనే రైతులను ఆదుకోకుంటే భవిష్యత్తులో తిండిగింజలు సమస్య ఉత్పన్నమవుతుందని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మికులు జీవనోపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పనికి ఆహార పథకం పని దినాలను పెంచి వారికి జీవనోపాధి చూపించాల్సిన బాధ్యత



బుచ్చిలో మాట్లాడుతున్న నాయకులు

ప్రభుత్వాలదే అని అన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం జూనియర్ భాగస్వామిగా ఉంద న్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బలవంతంగా ప్రజలపై భారాలు వేస్తున్నారని ఆయన వెల్లడించారు. విశాఖఉక్కును గనులు కేటాయించకుండా కాలయాపన చేస్తున్నార న్నారు. మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలపై అధికభారాలు మోపింద న్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని అధికారం చేపట్టి ఇప్పటివరకు ఏ ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గండవరపు శేషయ్య, చల్లకొలుసు మల్లికార్జున, రేకులగుంట అంకయ్య, పోతంశెట్టి శ్రీనివాసులు, గరికపాటి సురేష్, షేక్ జానీ బాషా, కన్నయ్య, సిహెచ్ వి రత్తయ్య, షేక్ ఖాదర్ బాషా, దత్త శ్రీ కోటయ్య పార్టీ, సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.



కొడవలూరులో...

ప్రజాశక్తి-కొడవలూరు : నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండలం లోని యల్లాయపాలెం, రాజుపాలెం గ్రామాల్లో సోమవారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రచార జాతర నిర్వహించారు. ఈ ప్రచార జాతరలో పాల్గొన్న సిపిఎం నాయకులు ఇంటింటికి వెళ్లి మహాసభల కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా మహాసభల్లో పాల్గొని సభలను జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు, సిఐటియు నాయకులు నరసింహులు, భూలోకం కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దారుకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

భూ ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని కొండాయపాలెం పంచాయతీ సర్వేనెంబర్ 1048/2లో 2.71 ఎకరాల భూమిని ఆక్రమించి చదును చేస్తున్నారని బెజవాడ బాలగురవయ్య తహశీల్దార్ ఎం.సుభద్రకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి బెజవాడ గురవయ్యకు 1999లో రెవెన్యూ శాఖ భూమిని ఇచ్చిందన్నారు. ఈ విషయమై పలుమార్లు రెవెన్యూ అధికారులకు తెలిపిన న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని ఆక్రమణదారుల నుండి తమ భూమిని తమకు అప్పగించాలని కోరారు. తక్షణమే స్పందించిన తహశీల్దార్ సంబంధిత విఆర్‌ఓ మాలకొండయ్యకు పిలిపించి కార్యాలయ రికార్డులను పరిశీలన చేసి తక్షణమే సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించారు.

ప్రజానాట్యమండలి జాతా ప్రారంభం

ప్రజాశక్తి-కోవూరు

ఫిబ్రవరి 1,2,3, తేదీలలో సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా జరుగు ర్యాలీలో బహిరంగ సభలో ప్రజలంతా పాల్గొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజానాట్యమండలి ప్రచార జాతను సోమవారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, బుజ్జయ్య, ఎస్కె బాబు, పెద్దబ్బయ్య, చాన్‌బాషా, బజార్‌సెంటర్ కార్యదర్శి బాషా, వెంకటేశ్వర్లు, హరి, పాతిమా, మోహన్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

జిఒ117 ఉపసంహరణపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి

జిఒ నెంబర్ 117 ఉపసంహరణపై అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం 117 జిఒ జారీచేసిందన్నారు. దానిపై అనేక ఉపాధ్యాయ సంఘాలు రద్దు చేయాలని ఆందోళన కూడా చేపట్టారన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రాగానే 117 జిఒ ఉపసంహరణపై ముసాయిదా ప్రవేశపెట్టి మండలంలోని అన్ని ప్రధాన ఉపాధ్యాయుల నుండి అభిప్రాయాలు



మాట్లాడుతున్న ఎంఇఒ తోట శ్రీనివాసులు

సేకరించామన్నారు. అనంతరం జిఒ ఎంఎస్ నెంబర్ 117 ఉపసంహరణపై పాఠశాల సముదాయాల పునర్ వ్యవస్థీకరణపై, నూతన మోడల్ ప్రైమరీ స్కూల్స్, హైస్కూల్స్ ప్రతిపాదనలపై ఆర్‌జెడి, జిల్లా విద్యాశాఖ అధికార్లుల వెబ్‌ఎక్స్ సమావేశంలో పాల్గొన్నారు.

కర్ర పోలయ్యకు నివాళులు

ప్రజాశక్తి-దగదర్తి

కర్ర పోలయ్య వర్ధంతి వేడుకలను సోమవారం ఆయన స్వగ్రామమైన అనంతవరం పంచాయతీలోని లైన్స్ కాలనీలో నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు పులిగుండ్ల శ్రీరాములు మాట్లాడుతూ మాజీ ఎంఎల్ఎ జక్కా వెంకయ్య శాసనసభ్యులుగా ఎన్నికైన సందర్భంలో దగదర్తి అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్న సందర్భంలో జంకా వెంకయ్యతో కలిసి సమస్యలపై పోరాడిన వ్యక్తి కర్ర పోలయ్య అని తెలిపారు. రైతులకు సాగునీరు లేక పొలాలు బీడుగా మారిన సందర్భంలో దగదర్తి – మంగమూరు కాలువ కోసం పోరాటం చేసిన వ్యక్తి అని ఆయన తెలిపారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎపిఐసి కోసం భూములను సేకరించి సందర్భంలో భూములు కాలిపోయిన రైతులకు పరిహారంగా ఎకరాకు రూ.2లక్షలు ఇస్తామని చెప్పడంతో.. కాదు ఎకరాకు రూ.10 లక్షలు చొప్పున పరిహారం అందించాలని వారు డిమాండ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం దానికి అంత ఇవ్వలేమని చెప్పడంతో ఎకరాకు రూ.10 లక్షలు ఇచ్చేంత వరకూ అప్పటి ప్రభుత్వంపై పోరాటం చేయడంతో అధికారులు దిగొచ్చి ఎకరాకు రూ.10లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తామని చెప్పేంతవరకు పోరాటం చేసిన



మాట్లాడుతున్న పులిగండ్ల శ్రీరాములు

వ్యక్తి ఆయన అని కొనియాడారు. ఈ సందర్భంగా దగదర్తి, అల్లూరు మండలాల సిపిఎం బాధ్యతలు గోపసాని రమేష్ మాట్లాడుతూ గతంలో సిపిఎం మండల బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మండల ప్రజలు ఎదుర్కొన్న సమస్యలపై పలుదపాలు ధర్నాలు చేసి అంతేగాక ప్రజల సమస్యలపై అధికారులకు అర్జీలు ఇచ్చి వారి సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేసిన గొప్ప మహనీయులని కొనియాడారు. ఇలాంటి గొప్ప వ్యక్తి లేకపోవడం చాలా బాధాకరమని వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గోపసాని మధు, భత్తల హరి, గొల్లపల్లి వెంకటరమణయ్య, మురికెం సీనయ్య, మంద మహేష్, అనంతరం శాఖ కార్యదర్శి పెరికల మాల్యాద్రి, గురజాల వెంకటేశ్వర్లు, ఒంటేరు సుధాకర్, జన విజ్ఞాన వేదిక నాయకులు మాదాల రామ్మోహన్ రెడ్డి, గోపసాని రవి, కర్ర రఘురామ్, దామవరం, నారాయణపురం, అనంతపురం, లైన్స్ నగర్ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మహాసభల జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-దుత్తలూరు

నెల్లూరులో జరిగే సిపిఎం 27వ మహాసభలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దుత్తలూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి గుజ్జులా మల్లికార్జున సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. అనంతరం సిపిఎం కార్యాలయంలో 27వ మహాసభ గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు నేలటూరి సింహాద్రి, దాసరి గంగయ్య, గురునాథం, అన్నయ్య పాల్గొన్నారు.



సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

రైల్వే ట్రాక్‌మెన్‌ల సమస్యలపై సోమవారం బిట్రగుంటలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ చైర్మన్ మద్దిబోయిన వెంకట శేఖర్ మాట్లాడుతూ నైట్ పెట్రోలింగ్‌లో ఇద్దరిని నియమించాలని, నైట్ పెట్రోలింగ్ చేసే డ్యూటీ పది కిలోమీటర్ల లోపే ఉండాలని కోరారు. కీమ్యాన్ పనిభారం తగ్గించాలని, మహిళా ట్రాక్‌మెన్‌లను వేరే డిపార్ట్‌మెంట్‌లోకి మార్చాలని కోరారు. లాటరల్ ఇండక్షన్ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు మధు, నరసయ్య, మైఖేల్, శైలేష్, రఘు, మహేంద్ర, శ్రీహరి, దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు దాతల సహకారం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు దాతలు మూడు టేబుల్లు, మూడు కుర్చీలను అందజేసినట్లు హెచ్ఎం గాజులపల్లి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ కంబాల నరసమ్మ వారి తల్లిదండ్రులు రవణమ్మ – నరసయ్య జ్ఞాపకార్థంగా వాటిని అందజేశారన్నారు. అనంతరం పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా అరటి పండ్లు స్వీట్లును విద్యార్థులకు దాతలు అందజేశారు. ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, ఆదిలక్ష్మి, ప్రశాంత్‌కుమారి పాల్గొన్నారు.



మానవత్వం చాటుకున్న హెల్త్ అసిస్టెంట్

ప్రజాశక్తి - ఉదయగిరి

మండల పరిధిలోని దాసరపల్లి మలుపు వద్ద మోటార్ బైక్ అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో సోమవారం ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం జరిగిన సమయంలో అటువైపుగా వెళ్తున్న హెల్త్ అసిస్టెంట్ మన్సూర్‌ఆలీ వెంటనే క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ ఘటన ఉదయగిరి నుండి దాసరపల్లికి వెళ్తుండగా చోటు చేసుకోవడంతో క్షతగాత్రులను ఉదయగిరి సిహెచ్‌సికి తరలించారు. క్షతగాత్రులకు సకాలంలో మన్సూర్‌అలీ ప్రథమ చికిత్స చేయించడంతో రక్తస్రావం ఆగిపోవడంపై కుటుంబ సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు.

పొగాకు బ్యారెన్ దగ్ధం

ప్రజాశక్తి-మర్రిపాడు

మర్రిపాడు గ్రామానికి చెందిన గంగవరపు వెంకటసుబ్బయ్య పొగాకు బ్యారెన్ సోమవారం అగ్నికి ఆహుతి అయింది. బ్యారెన్‌లో పొగాకు అల్లిన కర్రను క్యూరింగ్ కోసం ఉంచారు. క్యూరింగ్ సమయంలో ప్రమాదవశాత్తు ఆకులు రాలి గొట్టాలపై పడడంతో మంటలు వ్యాపించి బ్యారెన్‌లో ఉన్న పొగాకు మొత్తం అగ్నికి ఆహుతయింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.3.50 లక్షలు నష్టం వాటిల్లి నట్లు బాధిత రైతు వాపోయారు. వెంటనే మర్రిపాడు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో అదుపు చేశారు.

కమ్యూనిస్టు ఉద్యమాలు.. ప్రజా విజయాలు..!

ఎర్రజెండా చేతబట్టి భూస్వాములు.. పెత్తందార్లు.. జమీందార్లు.. పెట్టుబడిదారులను ఎదిరించారు.. దాడులు.. పోలీసుల లాఠీఛార్జీలు.. పోలీసుల తూటాలు.. అక్రమ కేసులు.. జైలు జీవితాలు.. హత్యలు.. అన్నింటికి భరించి, ఎదిరించిన ఎర్రజెండా నెల్లూరు జిల్లాలో రెపరెపలాడుతుంది. ఎందరో ఉద్యమకారుల త్యాగాలతో తడిచి ముద్దైన జెండా ఎన్నో ప్రజా విజయాలను సొంతం చేసుకుంది...నేతలు మారారు... ఎర్ర జెండా వన్నెమాత్రం తగ్గలేదు... ఇప్పటికీ అదే స్ఫూర్తితో జిల్లాలో కార్మిక పోరాటాలు , విద్యార్థి, యువజన, మహిళా ఉద్యమాలు సాగుతున్నాయి.. తరాలు మారినా..ప్రజల కష్టాలు ఏదో రూపంలో కనిపిస్తూనే ఉన్నాయి. కమ్యూనిస్టులు తామున్నంటూ ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు.. ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో సీతారాం ఏచూరి (అనిల్ గార్డెన్) నగర్‌లో నిర్వహించనున్న మహాసభల సందర్భంగా జిల్లాలో జరిగిప పోరాటల చరిత్ర తెలుసుకుందాం..

- ఏడు దశాబ్దాల పోరాట చరిత్ర
- సిపిఎం రాష్ట్ర మహాసభల ప్రత్యేకం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఎర్రజెండా చేబూని ప్రజలు ఇప్పటికీ పోరాట మార్గాన్ని అనుసరిస్తున్నారు. నెల్లూరు జిల్లా ఉద్యమానికి ఎంతో గొప్ప చరిత్ర ఉంది. పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య, డాక్టర్ రమచంద్రారెడ్డి, జెట్టి శేషారెడ్డితోపాటు ఎందరో నేతలు తమ జీవితాలను ప్రజల కోసం త్యాగం చేశారు.ఇక్కడ నిర్వహించిన ఉద్యమాలు రాష్ట్రానికి, దేశానికి ఆదర్శంగా నిలిచాయి. 1933-34 సంవత్సరంలో వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పడింది. సుందరయ్య దీనిని ప్రారంభించారు. అక్కడ నుంచి కూలీ పోరాటాలు ప్రాణం పోసుకున్నాయి. 1938లో విడవలూరులో సమ్మెను ప్రారంభించారు. పిచ్చి ముంతలు పోయి రోజు కూలీ ఇవ్వాలని, పాలేర్లకు రెండు తూములు, నెలసరి బత్తా, పాలేర్లకు రెండు రోజుల సెలవులు, అనేక సమస్యతో 14 రోజులు సమ్మె చేశారు. అక్కడ ప్రారంభమైన సమ్మె నెల్లూరు, ఇందుకూరుపేట, టిపి గూడూరు, కోవూరు తాలుకాకు పాకింది. 1938లో రెండు నెలల సమ్మె చేశారు. ఫలితంగా కూలీలు తమ న్యాయమైన కోర్కెలను తీర్చుకున్నారు. 1941లో వేగూరు గ్రామ కూలీలు సమ్మె ప్రారంభించారు. దాదాపు మూడు నెలల ఇది జరిగింది. భూస్వాములను ఎదిరించారు. పోలీసుల లాఠీ ఛార్జీ చేశారు. అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేసి, కావలి జైలుకు పంపారు. ఈ సమ్మె ఉధృతం కావడంతో పార్లమెంటరీ కార్యదర్శి కూలీలు, భూస్వాములతో చర్చలు జరిపి సమ్మె విరమింప చేశారు. రైతు రంగంలోనూ పోరాటాలు జరిగాయి. జమీందారీ విధానం రద్దు , రైతు రుణభారం, పంటలకు గిట్టుబాటు ధర, వంటి సమస్యలతో రైతాంగ పోరాటాలు సాగాయి. కావలి తాలుకాలో కరణం మేరల పేరిట జరుగుతోన్న దోపిడీ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమం జరిగింది. కోవూరు తాలుకా డెల్టా గ్రామాల్లో సాగునీటి పారుదల విషయంలో రైతులు ఆందోళనలు చేశారు. దీనికి రైతు సంఘం నాయకత్వం వహించింది. 1931లో రాష్ట్రంలో జమీందారీ వ్యతిరేక రైతు సంఘాలు ఏర్పాటు చేశారు. అవి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోనే ఉండేవి. 1939 జనవరి 12 నుంచి 19 వరకు జమీన్‌రైతు రక్షణ వారంగా నిర్వహించారు. వెంకటగిరి జమీందారికీ ప్రాంతాలలో యుద్ధ వ్యతిరేక కార్యక్రమాలతో పాటు నడిపారు. 1934లో కమ్యూనిస్టు పార్టీపై నిషేదం విధించారు. కార్మికుల మధ్య పనిచేయడానికి ఒక వేదిక తయారుచేశారు.

1934 నుంచి దేశ వ్యాప్తంగా ఉన్న ప్రెస్‌వర్కర్స్ యూనియన్లలో అఖిలభారత సంఘం ఏర్పాటు చేయ డానికి కృషిచేశారు. దానికి అనుగుణంగా నెల్లూరు లోనూ పోరాటం జరి గింది. 1936 - 37 ప్రాంతంలో రైల్వే సమ్మె జరిగింది. 1938లో బిట్రగుంట రైల్వే కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. కార్మికులకు సెలవులు లేవు. 1939 ఆగస్టు 17న బిట్రగుంట ప్రదర్శన జరిగింది. దేశవ్యాపితంగా సాగిన సమ్మెలో బిట్రగుంటలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 1939-40 సంవత్సరంలో మున్సిపల్ కార్మిక సంఘాలు ఏర్పాటు చేశారు. నెల్లూరు మున్సిపాలిటీలోనూ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మున్సిపల్ కార్మికులు పోరాటాలు చేస్తూనే ఉన్నారు. 1938 నవంబర్‌లో జిల్లాలో 30 మైకా గనులు ఉండేవి. 6 వేల మంది కార్మికులు పనిచేసేవారు. ఉదయం 8,30 నుంచి 7 గంటల వరకు పనిచేయించేవారు. రోజుకు కేవలం 5 అణాలు కంటే తక్కువ కూలీ ఇచ్చేవారు. 1942లో గూడూరు డివిజన్ మైకాగని కార్మిక సంఘం ఏర్పాటు చేశారు. కార్మికులు పెద్ద ఎత్తున సమ్మె చేయడంతో అప్పుడు కార్మిక సంఘాన్ని యాజమాన్యం గుర్తించింది. 1936లో అఖిల భారత విద్యార్థి సంఘం ఏర్పాటు చేశారు. ఎఐఎస్ఎఫ్ ప్రథమ మహాసభ 1938 జనవరి 29,30 తేదీల్లో నెల్లూరులో నిర్వహించారు. అటు తరువాత ఎస్ఎఫ్ఐ ఏర్పాటు, విద్యార్థుల కోసం జరిపిన పోరాటాలు, సాధించిన విజయాలతో జిల్లాలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా పనిచేసింది. 1934 డిసెంబర్ 31 విశాఖపట్నంలో ఆంధ్ర రాష్ట్ర సోషలిస్టు పార్టీ మభహాసభ నిర్వహించారు. అక్కడే ఆంధ్ర రాష్ట్ర యువజన సంఘం ఏర్పాటు జరిగింది. గూడూరులో 1942 అక్టోబర్ 4న జరిగింది. జిల్లా వ్యాపితంగా యువజన కార్యకలాపాలు సాగాయి. డివైఎఫ్ఐగా ఏర్పడిన తరువాత నెల్లూరు జిల్లాలో ఆ సంఘం యువకుల్లో భాగ పనిచేసింది. అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించారు.



పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానుష దాడులపై వామపక్షాల నిరసన ప్రదర్శన (ఫైల్)



కరపత్రాలు అందజేస్తున్న నాయకులు (ఫైల్)



ప్రజా సమస్యల పరిష్కారం కోసం చలో కలెక్టరేట్ (ఫైల్)

అదే ఉద్యమ స్ఫూర్తి..!

నెల్లూరు జిల్లాలో రైతాంగం, వ్యవసాయ కార్మికులు, యువజన, విద్యార్థి, మహిళ, కార్మిక సంఘాలు ఏర్పాటు ఈ రోజువి కాదు. స్వాతంత్ర్యానికి ముందే సంఘాలు ఏర్పాటు చేశారు. అదే స్ఫూర్తితో నేడు సంఘాలు నడుస్తున్నాయి. సిఐటియు ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు సాగాయి. ఎపి జెన్కో థర్మల్ ప్రాజెక్టును అదానీకి కట్టబెట్టడానికి ప్రయత్నాలు జరిగాయి. దీనికి వ్యతిరేకంగా సుమారు ఏడాది పాటు ఉద్యమం నడిచింది. చివరికి ప్రభుత్వం దానిని ఉపసంహరించుకుంది సెజ్‌ల్లో కార్మికులకు కనీస వేతనాలు, పర్మినెంట్, ఎనిమిది గంటల పనిదినాలు అమలుచేయాలనే డిమాండ్లతో పోరాటాలు సాగుతూనే ఉన్నాయి. రైతు సంఘాలు జిల్లాలోని సాగునీటి సమస్యలపైనా, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయ కార్మిక సంఘాలు కూలీరేట్లు పెంచాలని, పోరాటాలు సాగుతున్నాయి. యువ జన సంఘాలు ఎక్కడా ఏ సమస్య వచ్చినా ఆందోళన చేస్తున్నారు. విద్యార్థి సమస్యల పైనా ఎస్ఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుంది. ఆ రోజు ఏ ఆశయం కోసం సంఘాలు ఏర్పాటు చేసినా ఇప్పుడు అదే స్ఫూర్తితో నడుస్తున్నాయి. కమ్యూనిస్టు పోరాట ఫలితంగా ప్రజలు అనేక విజయాలు సాధించారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు నెల్లూరులో జరుగుతోన్న వేళ ఒక సారి పోరాటాలు గుర్తుచేసుకోవడం సముచితం.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను సోమవారం సిపిఎం ప్రతినిధులు ఆవిష్కరించారు. ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నెల్లూరులో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ తోటపల్లి గూడూరు మండలం, ఇసుకపాలెం శాఖ కార్యదర్శి బండి శౌరి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, మండల కమిటీ సభ్యులు మారుబోయిన రాజా, మోచర్ల రాధయ్య, ఇనమాల కొండయ్య, నెల్లిపూడి మణి, ఇల్లపు కుమార్, తాని చిన్న, ఇంగిలాల రామయ్య, మస్తాన్, ఈదురు కొండయ్య, తేలు మేటి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం మహా సభలలో సిపిఎం ప్రతినిధులు, అన్ని సంఘాల కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



ఎరువుల దుకాణంలో తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి

పట్టణంలోని పలు ఎరువులు, పురుగు మందులు దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు పలు రికార్డులు, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం గూడెంలో నిల్వ ఉంచిన ఎరువులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తనిఖీ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందించాలని, ఎరువులు కొరత లేకుండా చూడాలని సూచించారు. రసీదులు లేకుండా అమ్మకాలు జరిపితే అట్టివారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎడిఎ చెన్నారెడ్డి, మండల ఇఒ అంజనేయనాయక్, ఎరువుల దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

31 వరకు పశు ఆరోగ్య శిబిరాలు

ప్రజాశక్తి-మర్రిపాడు



మండలంలో ఉచిత పశువైద్య శిబిరాలు 31వ తేదీ వరకు జరుగుతాయని పశుసంవర్ధక శాఖ ఎడి డాక్టర్ గురుజయంతి తెలియజేశారు. సోమవారం ఆమె నందవరంలో ఉచిత శిబిరాన్ని ప్రారంభించి దూడలకు నట్టల నివారణ మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు అనుకూలించక పశువులు రోగాల బారినపడి మృత్యువాత పడటంతో రైతు ఆర్థికంగా చితికి పోతున్నారన్నారు. రైతులకు అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పశువులు, దూడలు, సన్న జీవాలకు నట్టల నివారణ మందులను ఉచితంగా ఇటీవల బరువు పెరిగి ఆరోగ్యంగా ఉంటాయని, పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. పశువుల యజమానులు ఈ ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.



పశు వైద్య శిబిరంలో పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని పుల్లాయపల్లిలో సోమవారం నిర్వహించిన పశువైద్య శిబిరంలో ఎడిఎ శశిధర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నట్టల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో కుర్రపల్లి వైద్యులు వినయ్‌కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ కిషోర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



జాతీయ రహదారిపై ట్రాఫిక్ పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని నెల్లూరుపాలెం వద్ద నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై ట్రాఫిక్ విధానాన్ని ఆత్మకూరు సిఐ గంగాధర్ పరిశీలించారు. నేటితో సంక్రాంతి సెలవులు ముగియడం సెలవులకు వచ్చిన వారికి తిరుగు ప్రయాణం సందర్భంగా నెల్లూరుపాలెం వద్ద ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండడంతో ఆత్మకూరు ఎస్ఐ జిలాని, స్టేషన్ సిబ్బందితో కలిసి జాతీయ రహదారిపై వాహనాల రాకపోకులను పరిశీలించారు. తిరుగు ప్రయాణంలో ఉన్న ప్రాణులకు కొంత సేపు మాట్లాడి అక్కడికి వస్తున్న వాహనాలను తీరును గమనించి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తమ సిబ్బందిని అక్కడే ఉంచి వెళ్లారు.



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

త్వరలో జరగనున్న జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పరీక్షను ఆర్‌డిఒ స్వయంగా పర్యవేక్షించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులకు ఓటర్స్ డే అయిన 25వ తేదీ బహుమతులు అందజేయనున్నట్లు ఆర్‌డిఒ పావని తెలిపారు.



పాడి పశువులకు మందులు పంపిణీ

ప్రజాశక్తి-దుత్తలూరు

పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా సోమవారం దుత్తలూరు మండలం తెడ్డుపాడు గ్రామ పంచాయతీలో సర్పంచ్ బోయపాటి వెంకటరత్నం అధ్యక్షతన, పాడిపశువులకు, దూడలకు నట్టల నివారణ మందులు ఇచ్చారు. అలాగే రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగిస్తూ పాడి పశువులకు మందులు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో ఎంపిటిసి తాళ్లూరి దయానందం, పాల ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు దారపనేని చెన్నకేశవులు, పచ్చవ కృష్ణ, పచ్చవ వెంకట రమణయ్య, కొండ్రాజు మాల్యాద్రి, పశువైద్య సిబ్బంది, అంకి భాస్కర్, రమేష్, వసీం, అమీర్, జావిద్, కేశవ కుమారి, రైతులు పాల్గొన్నారు.

29న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 29వ తేదీ బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలోని సమావేశం మందిరంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కేత వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరుగుతుంది. ఈ సమావేశానికి మండల ప్రజాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు సర్పంచులు, అధికారులు తప్పకుండా హాజరు కావాల్సిందిగా కోరడమైనది. అలాగే పారిశుధ్యం, తాగునీటి సరఫరా శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్ పనులపై సమీక్ష ఉపాధి హామీ, ఐసిడిఎస్, గృహ నిర్మాణ శాఖ, పశు సంవర్ధక శాఖ అధికారులు ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా కోరారు.



క్యాలెండర్‌లు పంపిణీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్‌బాషా ఆధ్వర్యంలో పేదలకు జనసేన క్యాలెండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో జనసేన పార్టీ తరపున క్యాలెండర్‌ను ముద్రించి, ఉచితంగా ప్రతి గ్రామంలో పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో జనసైనికులు వెంకీ, భాను, వెంకటరావు, సురేష్, చంద్ర, రెహమాన్, అర్బాస్‌అలీ, వసీం పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు నీరందిస్తాం..

ప్రజాశక్తి-బిట్రగుంట

రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు కృషి చేస్తామని డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు అన్నారు. సోమవారం కావలి కాలువ డిస్ట్రిబ్యూటర్ కమిటీ సమావేశాన్ని చైర్మన్ కండ్లగుంట.మధుబాబు నాయుడు అధ్యక్షతన బోగోలులోని సోమశిల ప్రాజెక్టు కావలి కాలువ సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో నీటిసంఘం అధ్యక్షులు పాల్గొని పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ మధుబాబు నాయుడు మాట్లాడుతూ కావలి కాలువకు వచ్చే నీటిని పెంచాలని 650 క్యూసెక్కులు చేయాలని, ఎస్‌విపిఎం చివరి ఆయకట్టుకు, దామవరం మైనర్ కాలువ చివరి ఆయకట్టుకు – చామదల మైనర్ కాలువ చివరి ఆయకట్టుకు నీరు అందించేందుకు షెడ్యూల్ తయారు చేయడం, కాలువ మీద



మాట్లాడుతున్న కండ్లగుంట మధుబాబునాయుడు

ఉన్న మోటార్లు వారంలో కాలువ సగభాగం వరకు మూడు రోజులు సగం నుంచి చివరి వరకు మూడు రోజులు మోటార్లు ఆన్ అండ్ ఆఫ్ సిస్టమ్ ప్రకారం మోటార్లు వేయాలని రైతులను కోరుతూ బోగోలు సబ్ డివిజన్ కార్యాలయం 30 సంవత్సరాలుగా రెంటెడ్ ప్రయివేటు బిల్డింగ్‌లో ఉన్న కారణంగా సొంత బిల్డింగ్ నిర్మాణం కోసం స్థలం కేటాయింపు చేయాలని తహశీల్దారు, కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డికి తెలియజేసినట్లు తెలిపారు. టెంపరరీ లష్కర్‌లను ఏర్పాటు చేయాలని, కాలువల షట్టర్లు రిపేర్ చేయాలని, అజెండాలో ఆమోదించిన తీర్మానాలపై అధికారులకు ఎంఎల్ఎకు పంపించారు. కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మండల టిడిపి అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు రైతుల పక్షాన కొన్ని సూచనలు చేశారు. ఎస్ విపిఎం అధ్యక్షుడు యర్రం.వెంకటేష్ రెడ్డి కృష్ణారెడ్డి, ఎస్ విపిఎం అధ్యక్షుడు యాన్నబత్తిన రమణయ్య, కాకు రమణయ్య, చామదల మైనర్ కాలువ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, అధ్యక్షుడు హరిబాబు, రైతునాయకులు దేగా.మాల్యాద్రి, దేగా.వెంకయ్య, మారుబోయిన.గోపాల్, దామవారం మైనర్ ఉపాధ్యక్షుడు కప్పెర రాధాకృష్ణ, బోగోలు రైతునాయకులు మద్దిబోయిన వెంకటేశ్వర్లు, చేబ్రోలు శ్రీదర్, బసిరెడ్డి, కొండ బిట్రగుంట, తాళ్లూరు రైతు నాయకులు, డిఇ సత్యప్రసాద్, ఎఇలు మాధవరావు, వెంకటేష్, గిరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

31న సివిల్ రైట్స్‌డే

ప్రజాశక్తి-ఉదయగిరి



మండలం లోని వెంకట్రావు పల్లెలో 31వ తేదీన శుక్రవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఎం.సుభద్ర తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 31వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఎస్‌సి, ఎస్‌టి కాలనీలో సివిల్ రైట్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారన్నారు. అందులో భాగంగా 31న వెంకటరావుపల్లిలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయా కాలనీలో ఏమైనా ప్రధానమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి చొరవ చూపుతామని తెలిపారు. ముఖ్యంగా మండలస్థాయి అధికారులు సకాలంలో వెంకట్రా వుపల్లి గ్రామానికి చేరుకొని సమావేశంలో పాల్గొనాలన్నారు.

టిడిపి శాశ్వత సభ్యత్వం నమోదు

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్



సభ్యత్వం నమోదును చూపుతున్న మంత్రి

చేజర్ల మండల టిడిపి నాయకులు, సొసైటీ అధ్యక్షులు బూదల్ల వీరరాఘవ రెడ్డి సోమవారం పార్టీ శాశ్వత సభ్యత్వం స్వీకరించారు. ఆత్మకూరు నియోజకవర్గం చేజర్ల మండలంలోని పలువురు టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరు గిరినాయుడు సూచన మేరకు శాశ్వత సభ్యత్వం స్వీకరించడం విదితమే. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా శాశ్వత సభ్యత్వాన్ని బూదల్ల వీర రాఘవరెడ్డి స్వీకరించారు. కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా జరుగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తాళ్లూరి గిరినాయుడు సమక్షంలో బూదల్ల వీర రాఘవరెడ్డి టిడిపి శాశ్వత సభ్యత్వం స్వీకరించారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-వరికుంటపాడు

జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం వరికుంటపాడులో ఎస్ఐ రఘునాథ్ ఆధ్వర్యంలో జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులతో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన యాక్సిడెంట్, హెల్మెట్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకట సుబ్బయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వరికుంటపాడులో విద్యార్థుల మానవహారం

పలుచోట్ల రీసర్వేపై గ్రామసభ

ప్రజాశక్తి-దగదర్తి

మండల పరిధిలోని రంగ సముద్రంలో సోమవారం రీసర్వేపై గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావాలి ఆర్‌డిఒ వంశీకృష్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా గతంలో రీసర్వే చేపట్టి తమకు ఉండాల్సిన భూమి కన్నా తక్కువ భూమి రికార్డులో నమోదైందని దానివల్ల చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని, అంతేగాక కొందరు రైతులకు తక్కువ ఉండాల్సిన భూమి కంటే ఎక్కువ నమోదు కావడండని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దానిపై స్పందించిన ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన రీసర్వేకు భిన్నంగా గ్రామాల్లో ఎలాంటి భూతగాదాలు, సమస్యలు రాకుండా శాశ్వత పరిష్కారం కోసం రీసర్వే చేపడుతున్నామని వారు తెలిపారు. రైతులు వారివారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించి ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, మండల సర్వేయరు ఎస్.కె. రబియా, విఆర్‌ఒలు, విఎఎలు, తదితరులు పాల్గొన్నారు.





ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కోవూరుపల్లి పంచాయతీలో సోమవారం తహశీల్దార్ సురేష్ బాబు ఆధ్వర్యంలో రీసర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సురేష్‌బాబు మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రీసర్వేలో రైతులు సమర్పించిన అర్జీలకు పరిష్కారం చూపించే చర్యల్లో భాగంగా రైతులకు భూమి హద్దులను చూపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వరి పొలాల్లో పరిశీలన

ప్రజాశక్తి-బిట్రగుంట

రైతులు తగిన మోతాదులో రసాయనిక ఎరువులను వాడాలని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ శివనారాయణ తెలిపారు. సోమవారం బిట్రగుంటలోనే వరి పొలాలను పరిశీలించిన అనంతరం ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ శివనారాయణ రైతులతో మాట్లాడారు. వరి పొట్టు దశలో ఉన్నందున బయో ఫర్టిలైజర్ పొటాషియాను కరిగించి మొక్కకు అందించే బ్యాక్టీరియాను వాడినట్లయితే చీడపీడల నుండి తట్టుకునే శక్తి మొక్కకు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మీనారాయణ, బోగోలు వ్యవసాయ అధికారిణి విజయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

ఉపకరణాలు అందజేతకు క్యాంప్

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం వయోవృద్ధులు, వికలాంగులకు ఉపకరణాలు అందజేయ నిమిత్తం, క్యాంప్ నిర్వహణ చేపట్టినట్లు ఎంపిడిఒ ప్రసన్నకుమారి తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థ, సంయుక్త ప్రాంతీయ కేంద్రం నెల్లూరు వారితో ఈ క్యాంప్ నిర్వహించామని, ఈ క్యాంపులో వికలాంగుల 31మంది, వయోవృద్ధులు 21మంది హాజరయ్యారని తెలిపారు. హాజరైన వారిని పరీక్షించి అందులో మూడు చక్రాల బండ్లు ఏడుగురికి, వినికిడి యంత్రాలు 15 మందికి, బ్యాటరీ మూడు చక్రాల సైకిళ్లు ముగ్గురికి, వీల్‌చైర్లు 15 మందికి, ఇతర పరికరాలు 10 మందికి అందజేస్తామని క్యాంపు నిర్వాహకులు తెలియజేశారు. కార్యక్రమంలో పునరావాస అధికారి ప్రవీణ్‌కుమార్, టెక్నీషియన్ స్తుతిలిక మిశ్రా, స్పెషల్ ఎడ్యుకేటర్ రఘు, మండల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ ప్రసన్నకుమారి

వ్యవసాయ కళాశాలలో సందర్శన

ప్రజాశక్తి - ఉదయగిరి

మేకపాటి గౌతమ్ రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలను ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంను సోమవారం వ్యవసాయ పీఠాధిపతి చెరుకూరి శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ టి.గోపికృష్ణతో కలిసి వివిధ విభాగాల పనితీరును పరిశీలించి విభాగాధిపతులకు తగు సూచనలు సలహాలు చేశారు. కళాశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి కోసం భారత వ్యవసాయ పరిశోధన మండలి వారితో సూచించబడిన విద్యావిషయక పాఠ్యాంశంలో భాగమైన ఓయెస్టర్ పుట్టగొడుగుల పెంపక కేంద్రాన్ని పరిశీలించి అక్కడ చేపట్టిన విధి విధానాలను ప్రశంసించారు. తదుపరి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో జరిగిన సమావేశంలో డీన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల ఉనికిని రాష్ట్రము, దేశం, ప్రపంచానికి చాటి చెప్పేలా కృషి చెయ్యాలని సందేశాన్నిచ్చారు. కార్యక్రమంలో చివరగా అధ్యాపక అధ్యాపకేతర బృందం ఆయనను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో విభాగాధిపతులు డాక్టర్ జి.రఘునాథ రెడ్డి, డాక్టర్ ఎ.వి.ఎస్.దుర్గాప్రసాద్, డాక్టర్ ఎం.కిషన్ తేజ్, డాక్టర్ జి.రమేష్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



వ్యవసాయ కళాశాలలో సందర్శిస్తున్న డీన్ డాక్టర్ గోపికృష్ణ

వైభవంగా రుద్రాభిషేకం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం గ్రామ దత్తత నాయకుడు తిరుమూరు అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుమూరు వాణిల సౌజన్యంతో పుష్యలమాస బహుళ సప్తమి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసి ఉన్న శివలింగానికి మహన్యాసపూరక శత రుద్రాభిషేక పూజలను రుత్వికుల పర్య వేక్షణలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శాంతిహోమం, విశేష బస్మాభిషేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులందరూ ప్రాంగణంలో ఏర్పాటు చేసి ఉన్న 9 అడుగుల శివలింగానికి పాలతో అభిషేకం చేసే కార్యక్రమాన్ని నిర్వాహకులు కల్పించారు.

సమస్యలను పరిష్కరించేందుకే గ్రీవెన్స్

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని తాసిల్దార్ కార్యాలయం నందు సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా పలు సమస్యలపై నాలుగు అర్జీలు వచ్చాయని తాసిల్దార్ చంద్రశేఖర్ తెలియజేశారు ఈ సమస్యలను విచారించి త్వరగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు మండలంలో ఎక్కడ ఏ సమస్యలు ఉన్నా తమ వద్దకు తీసుకురావాలని ఆయన తెలియజేశారు.

టిడ్కో గృహాల ప్రాంగణాల్లోనే సచివాలయాలు ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాలలో మౌళిక వసతులను మెరుగుపరుస్తున్నామని, అందులో భాగంగా అన్ని ప్రాంతాల్లోని టిడ్కో గహాల సముదాయాల ప్రాంగణాలలో సత్వర పౌరసేవల కోసం ప్రత్యేకంగా ఒక్కో సచివాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ సూర్య తేజ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణాలలో హైమాక్స్ విద్యుత్ దీపాలతో పరిసరాలన్నీ రాత్రిపూట స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేశామని అన్ని ప్రాంగణాల్లో ప్రత్యేక శానిటేషన్ సిబ్బంది తో జంగిల్ క్లియరెన్స్, పిచ్చి మొక్కలను తొలగించామని తెలిపారు. అదేవిధంగా సెక్యూరిటీ సిబ్బంది గస్తీని ముమ్మరం చేసి ప్రాంగణంలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిర్మాణాలు పూర్తయిన గృహాలలో లబ్ధిదారు లందరూ చేరేలా అన్ని చర్యలు తీసుకుం టున్నామని, సచివాలయాల వారీగా లబ్ధిదారులు గహాలలో చేరేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గహ సముదాయాల్లో నూతనంగా చేరిన పెన్షన్ లబ్ధిదారులను ప్రాంగణంలోని సచివాలయానికే అనుసంధానం చేసి, ఇంటి వద్దనే పెన్షన్ అందేలా చర్యలు తీసుకుం టున్నామని వెల్లడించారు. నగరపాలక సంస్థ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు, అదనపు అంతస్తులు, ఇతర కట్టుబడులను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో హిమబిందు, అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

మారణాయుధాలతో దాడి చేస్తే అడ్డుకోవడం తప్పా?



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి


నిత్యం రోగులతో కిటకిటలాడే కావలి ఏరియా ప్రభుత్వవైద్యశాల లోకి మారణా యుధాలతో వచ్చి, భయకంపితులను చేస్తూ తమపై దాడి చేయబోతే ఆత్మ రక్షణ కోసం అడ్డుకోవడం తప్పా? అనిబోగోలు మండలం ఏనుగులబావి పంచాయతీ కోళ్లదిన్నె గ్రామ బాధితులు ప్రశ్నించారు. సోమవారం బాధితులు తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి కావలి టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు, టీడీపీ నేతలు మాట్లాడారు. గ్రామంలో వైసీపీ నాయకులు టీడీపీ ఫ్లెక్సీకి అడ్డుగా వైసీపీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయదలచారని, దానిని వారించినందుకు గ్రామంలో మాపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. గాయపడిన తాము చికిత్స పొందడం కోసం కావలి ఏరియా వైద్యశాలకు రావడం జరిగిందని, కత్తులు, కొడవళ్లతో మాపైకి దాడికి రావడం జరిగిందని, మా ప్రాణాలను రక్షించుకో వడానికి వారిని అడ్డుకునే క్రమంలో ఘర్షణ జరిగిందని తెలిపారు. పెద్ద ఎత్తున రోగులుఉండే ప్రభుత్వఆసుపత్రిలోకి మారణాయుధాలతో ప్రవేశించి, మా పైనే దాడికి పాల్పడటం దుర్మార్గం అని అన్నారు.అధికారం కోల్పోయినా వైసీపీ నేతల దౌర్జ న్యాలు తగ్గడం లేదని, ఇంకా తమ హవా చూపడానికి ప్రయ త్నిస్తున్నారన్నారు. గతం లోనూ మా గ్రామంలోని టీడీపీ నాయకులపై దాడులు చేయడం జరిగిందని, తిరిగి మాపైనే కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. 2019-24 మధ్య కాలంలో ప్రశ్నించినా, ఫ్లెక్సీ కట్టినా, చిన్న కార్యక్రమం చేపట్టిన కేసులు నమోదు చేశారని, వేధించారని వాపోయారు. వైసీపీ నేతలది దాడుల సంస్కృతి అని విమర్శించారు. టీడీపీ నేతలపై వైసీపీ నేతలు దాడి చేసి, నెపాన్ని టీడీపీ వారిపై నెట్టడానికి ప్రయత్నించడం దుర్మార్గం అని అన్నారు. మా గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి వైసీపీ నేతల నుండి మాకు రక్షణ కల్పించాలన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత మాజీ మంత్రి కాకాణి గోవ ర్ధన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి లకు లేదన్నారు. అభివద్ధి, సంక్షే మం రెండు కళ్ళుగా రాష్ట్రం ముం దుకు నడుస్తుందని తెలిపారు. కావలి శాసన సభ్యులుదగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పెద్ద ఎత్తున నిధులు తీసుకుని వచ్చి, నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నడుపుతున్నారని తెలిపారు. చంద్రబాబు విజ్ఞత కలిగిన నాయకుడని, శాంతి భద్రతల విషయంలో రాజీ పడరని తెలిపారు. అదేవిధంగా శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కూడా ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు.ప్రశాంత కావలినియోజక వర్గం లో చిచ్చురేపవద్దని, మీ అరాచకాలను సాగనివ్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోళ్లదిన్నె గ్రామ బాధితులువంటేరు తిరుపతి, పెనుగొండయ్య,ప్రమీలమ్మ కావలి టిడిపి పట్టణఅధ్యక్షులుగుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, దావులూరి దేవ కుమార్, బోగోలు మండల టీడీపీ అధ్యక్షులుమాలేపాటినాగేశ్వరరావు, బోగోలు మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్, కోడూరు వెంకటేశ్వర రెడ్డి, వెంకారెడ్డి, రాయి విజయ్, పైడి శ్రీహర్ష ప్రసన్న, తిరివీధి ప్రసాద్, వల్లూరి వెంకట కిరణ్ కుమార్, బాధిత కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవ"సాయం"లో భూసార పరీక్షలే కీలకం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నాణ్యమైన ధాన్యం దిగుబడిలో భూసార పరీక్షలు కీలక మని మండల వ్యవసాయ శాఖ అధికారి వివి శిరీష రాణి పేర్కొన్నారు. సోమవారం ఆమె మండలంలో పర్యటిం చారు. ఈ సందర్భంగా వ్యవసా యాధికారి మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ర సాయన ఎరువుల వాడాలని రైతులకు వివరించారు. నే లల్లో బాస్వరం 92 శాతం కంటే ఎక్కువగా వుందని దాం తో డీఏపీ ఎరువు వాడకం ఆపేయాలని, లేదా మోతా దు తగ్గించాలని సూచించారు. అంతేకాకాకుం డా గంధకం కూడా ఎక్కువగా వుంది కాబట్టి సల్ఫేడ్ ఇం జరీ వచ్చే అవకాశం ఉందని ఆమె తెలిపారు. నేలల్లో జింకు కూడా తక్కువగా వుండడంతో 20 కేజీల జింకు సల్ఫేట్ ఎకరాకు చల్లుకోవాలని సూచించా రు. వీలై నంతవరకు రసాయన ఎరువుల వాడకం తగ్గిం చి పచ్చి రొట్టె ఎరువులు, సేంద్రియ ఎరువులు, జీవన ఎ రువులు వాడి భూసారం పెంచాలని సూచించా రు. అనంతరం వరి పొలాలను సందర్శించి నానో డిఏపి ఆవశ్యకత వాడే విధానం శిరీష రాణి రైతులకు వివరిం చారు.కార్యక్రమం లో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రజాప్ర తి నిధులు పాల్గొన్నారు.

పార్లమెంటు సభ్యునికి వినతి



ఓఎస్ డి పెంచల్ రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

రైతాంగ సమస్యల పరిష్కారానికి కేంద్రం జోక్యం కోసం నెల్లూరు పార్లమెంటు సభ్యునికి వినతి పత్రం. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, ఇతర రైతాంగ సమస్యలను పరిష్కరించాలని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గత నాలుగేళ్లుగా ఆందోళన జరుగుతున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దలైవాల్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటికి 56రోజులు గడిచాయి. ఈ స్థితిలో జనవరి 20న సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా పార్లమెంటు సభ్యులను కలిసి మోడీకి చేర్చే విధంగా వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా సోమవారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో ఓఎస్ డి పెంచల్ రెడ్డికి సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా బృందం వినతి పత్రం అందజేయడం జరిగింది.

జనవరి 26న ర్యాలీ

రైతాంగం పండించే అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధరను గ్యారెంటీ చేస్తూ చట్టం చేయాలని రైతు సంఘాల డిమాండ్ కు 2021 డిసెంబర్ 9న కేంద్రం వ్రాతపూర్వక హామీ ఇచ్చింది. కానీ పార్లమెంట్లో చట్టం చేసేందుకు ఏ రోజూ ప్రయత్నించలేదు. ఈ హామీని అమలు చేయాలని గత నాలుగేళు ్లగా జనవరి 26న దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహిస్తోంది. ఈ నెల 26న కూడా అన్ని జిల్లా కేంద్రాలలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించాలని పిలుపునిచ్చింది. నెల్లూరు నగరంలో జరిగే ర్యాలీకి రైతాంగం పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం.కార్యక్రమంలో రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చిరసాని కోటిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంగపట్నం రమణయ్య, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వివి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్జీల వెల్లువ

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్‌హాల్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సోమవారం ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి 97 ఫిర్యాదులు స్వీకరించామని అధికారులు ప్రకటించారు. ప్రధానంగా అల్లూరు పరిధికి చెందిన మహిళ, తనకి తెలియకుండా మనోహర్ అనే వ్యక్తి ఆమె పేరుమీద ఎస్‌టి కార్పోరేషన్ నందు సబ్సిడీ లోన్ తీసుకొని కట్టకుండా ఉన్నందున నోటీసులు పంపినట్లు, విచారించి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. సైదాపురం పరిధికి చెందిన మహిళను కలువాయి మండలానికి చెందిన సికిందర్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో పరిచయం చేసుకొని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి 7 సంవత్సరాల నుండి సహజీవనం చేసి, ఇప్పుడు గర్భవతి అయినట్లు, పెళ్ళికి నిరాకరిస్తున్నట్లు ఫిర్యాదు చేయగా, వెంటనే విచారించి తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు స్వీకరించామన్నారు. బాలాజీనగర్ పరిధికి చెందిన వ్యక్తి పేరుమీద, హైదరాబాదుకు చెందిన మహేష్ మరో ఇద్దరు కలిసి ప్రముఖ బ్యాంక్ నందు అకౌంట్ ఓపెన్ చేసి 5 లక్షలు లోన్ తీసుకొని, కట్టనందున, బ్యాంక్ వారు మా ఇంటికి వచ్చి వేదిస్తున్నట్లు, విచారించి న్యాయం చేయాలని పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారన్నారు. దగదర్తి పరిధికి చెందిన మహిళను కావలికి చెందిన వ్యక్తి శారీరకంగా వేధిస్తున్నట్లు, లేకపోతే ఉద్యోగపరంగా ఇబ్బందులు పెడతానని బెదిరిస్తున్నట్లు ఫిర్యాదు చేయగా, వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలని బాదితులు కోరగా ఆయా పరిధిలోని పోలీసు అధికారులకు సూచనలు చేశామన్నారు. వెంకటాచల సత్రం పరిధికి చెందిన మహిళ, తన కుమార్తె నగరంలోని ఓ కళాశాలలో చదువుతూ నెల రోజుల నుండి కనిపించడం లేదని, ఆచూకీ కనుగొని అప్పగించాలని వాపోయినట్లు తెలిపారు. బుజ బుజ నెల్లూరు పరిధికి చెందిన మహిళ, 12 సంవత్సరాల క్రితం కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నట్లు, ప్రస్తుతం తన భర్త తన బాగోగులు చూసుకోకుండా నిర్లక్ష్యంగా ఉంటూ, వేదిస్తునట్లు, కౌన్సెలింగ్ నిర్వహించి కాపురాన్ని చక్కదిద్దాలని విజ్ఞప్తి చేశారన్నారు. బాలాజీనగర్ పరిధికి చెందిన మహిళ ఇంట్లో దొంగతనం జరిగినట్లు, చోరీ సొత్తు రికవరీ చేసి అప్పగించాలని బాధితులు వాపోయారన్నారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య , డిటిసి డిఎస్‌పి గిరిధర్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు సూచనలు, సలహాలు

ప్రజాశక్తి-సంగం

రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను వ్యవసాయాధికారి శ్రీహరి తెలిపారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయాధికారి శ్రీహరి మీడియాతో మాట్లాడారు.మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో మంగళవారం నుంచి ఎలుకుల మందు పంపిణీ చేస్తామని తెలిపారు. మండలంలో 52 కేజీల ఎలుకల ముందు అందుబాటులో ఉందన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు: నెల్లూరు రూరల్ డైకాస్ రోడ్ సెంటర్ లో ప్రచారం నిర్వహిస్తూ, విరాళాల సేకరిస్తున్న సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి కామ్రేడ్ బత్తల కృష్ణయ్య, రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కొండ ప్రసాద్, రూరల్ కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎస్కే ఖలీల్, ఆటో యూనియన్ నాయకులు ఎస్.కెషాన్వాస్ , కార్యకర్తలు ఎస్.కె భాజవలి సిహెచ్. రమణయ్య ఎస్.కె. ఎగ్బాల్, ఎస్కే. కాదర్, మహేష్ ,షబ్బీర్ ,మల్లీ , మీరా సందాని, అల్లా బక్షు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబానికి భరోసా

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థలోని చెత్త సేకరణ వాహనం డ్రైవర్ గా పనిచేస్తూ అనారోగ్యంతో మతి చెందిన చెరుకూరు సుబ్రహ్మణ్యం పార్థీవదేహానికి నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ దంపతులు నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థకు చెందిన కార్మీకుడు చెరుకూరు సుబ్రహ్మణ్యం అకాల మరణం బాధాకరం అని తెలియజేశారు.సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం,నగరపాలక సంస్థ నుండి సుబ్రహ్మణ్యం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అని తెలియజేశారు.

అన్న క్యాంటీన్లలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలోని ఏడు అన్న క్యాంటీన్లలో సమయపాలన పాటించాలని కమిషనర్ సూర్య తేజ నిర్వాహకులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక 19వ డివిజన్ శ్రీహరి నగర్, ముత్యాల పాలెం, రామలింగాపురం ప్రాంతాల్లో అధికారులతో కలిసి కమిషనర్ పర్యటించారు. రామ లింగాపురం అన్న క్యాంటీన్ ను సందర్శించి అల్పాహారం నాణ్యత, రుచి పరిశీలించిన అనంతరం ప్రజలకు కమిషనర్ స్వయముగా వడ్డించారు. స్థానిక ప్రజాప్రతినిధి మదన్ కుమార్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్, రెవెన్యూ అధికారి ఇనాయతుల్ల, ఈ.ఈ. శేషగిరి రావు, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన భోజనం సరఫరా చేయాలని, సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థులకు అంద జేస్తున్న భోజనం నాణ్యతా ప్రమాణాలకు విరుద్ధంగా ఉందని,ఈ కారణంగా పలు సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంతో అనారోగ్యానికి గురై ఆసుపత్రిపాలైయ్యారని, ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనవసతి కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాల యంలో మాట్లాడారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను నరేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్లో మెస చార్జీలు 3 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.మవిన్ జిల్లా కమిటీ సభ్యులు అభిలాష్,విక్రమ్, కాశీఫ్,నాని,యశ్వంత్ ఉన్నారు.

పన్ను వసూళ్లు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలో తాగునీటి కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని, బకాయిలు చెల్లించని వారి కనెక్షన్లను వెంటనే తొలగించాలని వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. కార్పోరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టిడ్కో,హౌసింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు, అధికారులతో సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. టిడ్కో ఎస్.ఈ మహేష్, ఈ.ఈలు, డి.ఈ లు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ లు శేషగిరిరావు, రహంతు జానీ, శ్రీనివాసులు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.



రహదారి భద్రత పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2025 లో భాగంగా కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, 36 వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల బ్యానర్ ను సోమవారం ఆవిష్కరించిచారు. 2025 సంవత్సర రహదారి భద్రత మాసోత్సవాల స్లోగన్ ను "రహదారి భద్రత ప్రచారం- శ్రద్ధ వహించండి" గా కేంద్ర ప్రభుత్వం నామకరణం చేయటం జరిగిందని కందుకూరు ఆర్‌టిఓ టివిఎస్ లక్ష్మీ తెలిపారు . ఈ రహదారి భద్రత మాసాఓత్సవాలు ఈనె 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరుగుతాయని కందుకూరు ఆర్టీవో టీ వీ ఎన్ లక్ష్మీ తెలిపారు. డిఎస్పి సి హెచ్ వి బాలసుబ్రమణ్యం, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాంబాబు, కందుకూరు సిఐ కె వెంకటేశ్వరరావు, కావాలి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి లక్ష్మీబాయి, కందుకూరు టౌన్ ఎస్ఐ వి.సాంబశివరావు, రూరల్ ఎస్సై బీబీ మహేంద్ర , మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు. ఇ

సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం కోరుతూ

సాంస్కృతిక ప్రచార జాతా ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర వ్యాప్తంగా దున్నే వానికి భూమి, పేదలకు ఇళ్ల స్థలాలు కావాలంటూ 276 గ్రామాల్లో భూ పోరాటాలు నిర్వహించి సుమారుగా 70 వేల ఎకరాల భూమిని నిరుపేదలకు పంపిణీ చేసిన ఘనత సిపిఎంకు దక్కుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నగరంలో ఫిబ్రవరి 1 నుంచి 3వరకు జరగనున్న 27వ సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాల ప్రచార జాతా ను సోమవారం ప్రారంభించారు.ఈ ప్రచార జాతాను ముత్తుకూరు గేట్ సెంటర్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ రెహనాబేగంతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. తొలుత ప్రచార జాతాలో పాల్గొంటున్న కళాకారుల బృంద సభ్యులు, ప్రజానాట్యమండలి కళాకారులు అధ్యక్ష కార్యదర్శులు జి.శేషయ్య, విజయ్‌కుమార్, రాంమ్మోహన్,వేణు, గోపి, శంకరయ్య, ఎం.వి.రమణ, ఎన్.శ్రీకాంత్, భాషా, శివయ్య తదితరుల మెడలో పార్టీ కండువా వేసి అభినందించారు. వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నగరంలో ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో మూడు రోజుల పాటు ఎపి సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు జరుగు తున్నాయన్నారు. మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా పలు ఉద్యమాలు, పోరాటాలు విజయవంతంగా నిర్వహించడంలో కీలక భూమికను పోషించిన సుమారు 700 మంది ప్రతినిధులు, నాయకులు హాజరు హాజరుకానున్నట్లు తెలిపారు. జాతీయ నేతలు ఎంఏ బేబీ, బృంధాకారత్, బి.వి రాఘవులు భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశనం చేస్తారన్నారు. ఈ మహాసభల్లో గడిచిన మూడేళ్ల కాలంలో తాము చేసిన పోరాటాలు, సాధించిన విజయాలు, బలాలు, బలహీనతలు చర్చలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సిపిఎం జిల్లా సెక్రటరియేట్ సభ్యురాలు షేక్ రెహనాబేగం మాట్లాడుతూ అనేక పోరాటాలకు పురిటిగడ్డగా పేరు గావించిన ఈ జిల్లాలో సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు నిర్వహించుకొనే అవకాశం రావడం సంతోషకరమన్నారు.సిపిఎం సీనియర్ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య, జెట్టి శేషారెడ్డి వంటి మహోన్నతులు సారధ్యంలో ముందుకు నడిచిన సిపిఎం పార్టీ భవిష్యత్తులో మరింత ముందుకు అడుగులు వేసేందుకు ఈ మహాసభలు ప్రతినిధి వర్గం చర్చలు నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు జి.నాగేశ్వరరావు, కాయంబు శ్రీనివాసులు, కట్టా సతీష్‌కుమార్, నజీర్ బాషా,శ్రీనివాసులరెడ్డి, ఎం.పుల్లయ్య పాల్గొన్నారు.



జాతాను ప్రారంభిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1 2 3 తేదీల్లో లో జరుగుతున్న సందర్భంగా రూరల్ నియోజకవర్గం పరిధిలోని డైకాస్ రోడ్ సెంటర్లో వాల్ పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య , రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండ ప్రసాద్ లు పాల్గొన్నారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఎస్కే ఖలీల్ ,ఎస్.కె ఎక్బాల్ , ఎస్కే కాదర్ ,ఎస్.కె కరిముల్లా , ఎస్.కె షబ్బీర్, పార్టీ ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు

ఎర్ర జెండాలు ఆవిష్కరణ

సిపిఎం రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో నగరంలోని అనీల్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నామని, సింహపురి ప్రజలు అందరూ భాగస్వాములై మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నగర నియోజకవర్గ పరిధిలోని కోటమిట్ట షాదీ మంజిల్ సెంటర్లో ఎర్రజెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఐదు దళాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి మహాసభల ప్రాధాన్యతను వివరించారు.సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మస్తాన్ బి, నగర కమిటీ సభ్యులు షేక్ రషీద్, షేక్ హుమయన్ మాట్లాడారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగేశ్వరరావు, నగర కమిటీ సభ్యులు షేక్ ఫయాజ్, బీపీ నరసింహ,మూలం ప్రసాద్, షేక్ జాఫర్, శాఖా కార్యదర్శులు మట్టిపాటి శ్రీనివాసులు, అశోక్, ఎస్. అంకయ్య పాల్గొన్నారు.

వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : ఫిబ్రవరి నెల ఒకటి ,రెండు ,మూడు తేదీల్లో నెల్లూరులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ కందుకూరు సుందరయ్య నగర్ ఆరో వార్డు పార్టీ శాఖ సభ్యులు వాల్ పోస్టులు రాశారు. సిపిఎం సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శి ఎస్కె మల్లిక ,ధనలక్ష్మి , షఫీ, కుమారి, రిహానా ,నజ్మా పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు : ఫిబ్రవరి 1 2 3 తారీకులలో నెల్లూరులో జరిగే 27 రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం గుడ్లూరులో గోడ



గుడ్లూరులో..

పత్రిక విడుదల చేశారు ఈ సందర్భంగా సిపిఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి వెంకటేశ్వర్లుమాట్లాడారు. గోడపత్రిక ఆవిష్కరించిన వారిలో సీనియర్ సిపిఎం నాయకులు జాలయ్య శాఖ



కందుకూరులో..

కార్యదర్శి కొట్టే వెంకయ్య దామ కష్ణయ్య పాలకీటి నాగేశ్వరరావు నేలటూరి తిరుపాలు సిఐటియు నాయకులు ఎస్కే షరీఫ్ చేవూరు సైమన్ యువజన సంఘం నాయకులు కొమరగిరి నాగేశ్వరరావు రామాల శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు

రెండో సాగుకు నీరు ఇవ్వాలి

ఎపి కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రాజెక్టులల్లో పుష్కలంగా నీరు ఉన్నాప్పటికీ రైతులు ఆనందంగా లేరని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ అన్నారు. సోమవారం నగరంలోని రామచంద్రారెడ్డి భవన్‌లో రైతు సంఘాల జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురిసినప్పటికీ వాతావరణంలో చోటు చేసుకున్న అనూహ్యమైన మార్పుల వల్ల కౌలు రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా వరిపంటల్లో 'షుగర్ లెస్ ' వరిసాగుబడి వెన్నూ తీయడంతో రైతులు ఆశించిన మేరకు పంట దిగుబడి కాలేదన్నారు. ఈ నేపథ్యంలో రైతులు, కౌలు రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. రెండవ పంట సాగుబడి చేసుకొనేందుకు అవకాశం కల్పిస్తామని, అందుకు తగిన నీటిని అందిస్తామని ఇరిగేషన్ శాఖ అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. రైతులకు క్వింటాళ్ళుకు రూ.500 బోనస్ గా ప్రకటించాలన్నారు. జిల్లా కౌలు రైతు సంఘంఅధ్యక్షులు ముత్యాల గురున్నాదం, ఏపి రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా



మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం నాయకులు

అని,8లక్షల ఎకరాల్లో వర పంట సాగుబడి అవుతుందని, ఈ ఏడాది సంవృద్ధిగా వర్షాలు కురవడం వల్ల సోమశిల,కండలేరు నీటితో కళకళలాడుతున్నాయన్నారు. ఈ నీటిని పొదుపుగా వాడుకోవడం వల్ల రెండో సారి వరి సాగుబడి చేసుకొనేందుకు అవకాశం ఉందన్నారు. అయితే అధికారులు తప్పుడు లెక్కలు చూపిస్తు, నీటిని ఇష్టానుసారంగా వాడుకోవడం, అనవసరంగా వృదాగా సముద్రానికి వదిలేస్తున్నారన్నారు. ప్రభుత్వం నీటిని వృదా చేయకుండా అవసరమైన మేరకు వాడుకొనేలా రైతాంగాన్ని చైతన్య పరిచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రెండవ సారి వరి సాగుబడి చేయడం వల్ల జిల్లాకు వేల కోట్ల రూపాయల ఆదాయం చేకూరుతుందన్నారు.

ఆశ్రమంలో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు

చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం అంటూ వాసవి క్లబ్ వనిత కందుకూరు వారి ఆద్వర్యంలో సోమవారం కందుకూరు వాసవి వనిత క్లబ్ కోశాధికారి తటవర్తి బీబీ జానమ్మ, వెంకటేశ్వర్లు కుమారుడు హేమంత్ పుట్టినరోజు సందర్భంగా మధిర శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ ఆదరణ అనాధ వద్ధాశ్రమంలో ఉన్న వారి మధ్య కేక్ కట్ చేసి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. కందుకూరు పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే నిరాశ్రయులకు యాచకులకు మధ్యాహ్నం ఆహారం పంపిణీ చేయడం జరిగింది. స్వర్ణ స్వయంకషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలోని పిల్లలకు సాయంత్రం అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, పామూరు రోడ్డు కోదండ రామాలయం వైస్ ప్రెసిడెంట్ గుర్రం అల్లూరయ్య పాల్గొన్నారు.